# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 23-04-2024 | సంపుటి: 17 | సంచిక: 43 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కేరళలో బర్డ్‌ఫ్లూ కలకలం

**అప్రమత్తం అయిన ప్రభుత్వం**
**కోళ్ల దిగుమతులపై ఆంక్షలు**



తిరువనంతపురం,ఏప్రిల్ 22: కేరళ రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ స్వైర విహారం చేస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే వాహనాలపై నిఘా వేశారు. ముఖ్యంగా కేరళ నుంచి కోళ్ళ దానా, కోళ్ళ ఉత్పత్తులు, కోడిమాంసం, కోడిగుడ్లు వంటివి సరఫరా మిగతా 2లో..

## అకాల వర్షాలతో పంటలకు నష్టం

**త్వరలోనే పరిహారం చెల్లిస్తామన్న మంత్రి తుమ్మల**



హైదరాబాద్, ఏప్రిల్22: రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వర్షాలతో జరిగిన మిగతా 2లో..

## 24న ఇంటర్ ఫలితాల వెల్లడి

**ప్రకట విడుదలచేసిన విద్యాశాఖ**
**తెలంగాణలో మరో పదిరోజుల్లో ఫలితాలు**
**ఈసి అనుమతితో అధికారుల కసరత్తు**

హైదరాబాద్,ఏప్రిల్22: ఇంటర్ ఫలితాల కోసం విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సమయం వచ్చేసింది. ఈనెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల చేయనున్నట్లు తెలంగాణ విద్యాశాఖ వెల్లడించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలు ఒకేసారి విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ

మిగతా 12లో..

## ఎన్నికల ముందు మమతకు భారీ షాక్

**2016నాటి స్టేట్‌లెవల్ సెలక్షన్‌టెస్ట్ రద్దు**
**కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు**

కోల్‌కతా,ఏప్రిల్ 22: పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో కలకత్తా హైకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో

మిగతా 12లో..

## విద్వేషాలు రెచ్చగొట్టొద్దు

**సమస్యలపై మాట్లాడండి**
**ప్రధాని మోడీకి చేతులు జోడించి చెబుతున్నా**
**దేశాన్ని నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తుంది**
**పేదరికం నుంచి బయటపడేందుకు ఉద్యోగ ప్రయత్నం**
**తేజస్వీ యాదవ్ భావోద్వేగ వ్యాఖ్యలు**

రాజస్థాన్,ఏప్రిల్ 22: ఆర్జేడీ నాయకుడు భావోద్వేగంతో తేజస్వీ యాదవ్ పలు వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాజస్థాన్ లోని బాన్స్ వారాలో ఆదివారం నిర్వహించిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోదీ%  % కాంగ్రెస్ పె

మిగతా 12లో..

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయిస్తా

## సెప్టెంబర్ 17లోపు తెరిపిస్తాను

- నిజామాబాద్ ప్రజలను బీజేపీ మోసం చేసింది
- ఎన్నికల కోడ్ పూర్తి అవ్వగానే రుణమాఫీ
- ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ
- మోదీ, కేసీఆర్ ఇద్దరూ తోడుదొంగలే
- బిజెపి ప్రకటించిన పసుపుబోర్డుపై స్పష్టత కరవు
- దేవుడిపేరుతో మోసం చేస్తున్న బిజెపి
- ఎన్నికల జనజాతర సభల్లో సిఎం రేవంత్ రెడ్డి



ఆదిలాబాద్/నిజామాబాద్,ఏప్రిల్22: సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్‌లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'జనజాతర' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు. 'నిజామాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. అధికారంలోకి రాగానే చక్కెర పరిశ్రమలు పునరుద్ధరణ గురించి ఆలోచించాం. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదు. పసుపు బోర్డు ఏర్పాటుపై బాండు రాసి ఇచ్చి భాజపా ఎంపీ అర్వింద్ మోసం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. చక్కెర పరిశ్రమ, పసుపు బోర్డులను జీవన్‌రెడ్డి సాధిస్తారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. కానీ, మోదీ దేవుడిని, భక్తిని ఓట్లుగా మార్చుకుంటున్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశాన్ని కాపాడాలంటే మళ్లీ కాంగ్రెస్ గెలవాలి'అని రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో ఎంపీ అభ్యర్థిగా ఉన్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. నిజామాబాద్ లో పెండింగ్ లో ఉన్న పనులన్నీ చేసే పూచీ తనదే అని హామీ ఇచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని కూడా మిగతా 2లో..

## అట్టహాసంగా 'పద్మ' అవార్డులు

**పద్మ విభూషణ్ అందుకున్న వెంకయ్య నాయుడు, చిరంజీవి**
**బంగ్లాదేశ్ సింగర్ రెజ్వానాకు పద్మశ్రీ**
**132 మందికి పద్మ అవార్డులు అందజేత**



న్యూఢిల్లీ,ఏప్రిల్22: దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో పద్మశ్రీ పురస్కరాల కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. అవార్డు గ్రహీతులకు పురస్కరాలు అందజేశారు. కళారంగంలో బంగ్లాదేశ్ గాయని రెజ్వానా చౌదరి బన్యాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మశ్రీని ప్రదానం చేశారు. మిగతా 2లో..

## అరుణాచల్‌ప్రదేశ్‌లో 8 కేంద్రాల్లో రీ పోలింగ్

**రీ పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు**

అరుణాచల్‌ప్రదేశ్,ఏప్రిల్ 22: దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రశాంతంగా ముగిసింది. అయితే తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం.. అరుణాచల్‌ప్రదేశ్‌లోని 8 కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని సోమవారం ఆదేశించింది. మిగతా 12లో..

## సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం

**అత్యాచార బాలిక గర్భ విచ్ఛిత్తికి అనుమతి**



న్యూఢిల్లీ,ఏప్రిల్22: అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలికకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. దాదాపు 30 వారాల ఆమె గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతించింది. దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. విస్తృత అధికారాలను ఉపయోగించుకుని తీర్పు మిగతా 2లో..

## ఇంటర్ తరవాత మూడేళ్ల లాకోర్సు

**అవకాశం ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు**
**తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం**

న్యూఢిల్లీ,ఏప్రిల్22: ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి తర్వాత నేరుగా మూడేళ్ల లా కోర్సు (ఎల్ఎల్‌బీ) చదివేందుకు అవకాశం ఉండాలని అభ్యర్థిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం మిగతా 2లో..

# అర్ధరాత్రి అక్రమ మైనింగ్..

**నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు..**

- సొసైటీ ర్యాంపుల్లో బినామీ కాంట్రాక్టర్ల పెత్తనం
- అక్రమంగా తరలిపోతున్న సహజ సంపద
- లారీ లోడింగ్ చేయాలంటే అదనంగా 3 వేలు చెల్లింపు..
- సీఎం ఆదేశాలను లెక్కచేయని మైనింగ్, టిఎస్ఎండిసి అధికారులు
- జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతర్..



భద్రాద్రి కొత్తగూడెం ప్రజాజ్యోతి ప్రతినిధి : అర్ధరాత్రిలో భారీ యంత్రాలతో గోదావరి నది మధ్యలో తవ్వేస్తూ జీవనదిని కాస్త బొందల గడ్డగా మార్చేస్తున్నారు. అనుమతులు పొందిన ప్రదేశాన్ని విడిచి ఇష్టానుసారంగా అనుమతి లేని చోట కూడా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ఇసుక క్వారీలో జరుగుతున్న అవకతవకలను బయటపెట్టేందుకు స్థానిక విలేకరులు గాని, జిల్లా ప్రతినిధులు గాని అటువైపుగా వస్తే కొందరు వ్యక్తులతో బెదిరింపులకు గురి చేయడమే కాక, దాడులకు సైతం సిద్ధపడుతున్నరని తెలుస్తోంది.

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు పట్టించుకోని అధికారులు..**

పరిపాలనపరంగా కొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్న తెలంగాణ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమవుతున్నట్లు మీడియా ముఖంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నూతన ఇసుక పాలసీ ప్రకారం గతంలో అనుమతి పొందిన కాంట్రాక్టర్లు స్టాక్ పాయింట్లలో డంపు చేసుకున్న ఇసుకనే మిగతా 12లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహజ సంపదలకు పెట్టింది పేరు. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతం అవడంతో ఇసుక సంపదకు కొదవలేదు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరదల కారణంగా పంట పొలాల్లో ఇసుక మేటలు తీసేందుకు కొన్ని సొసైటీ ర్యాంపులకు అనుమతులు ఇచ్చింది. దీని ద్వారా గిరిజనుల ఆర్థిక స్వలంబన ఏర్పడుతుందని ప్రభుత్వం భావించింది. కానీ అమాయక గిరిజనులను కొందరు బినామీ కాంట్రాక్టర్లు డబ్బు ఆశ చూపి వారికి నయానో, భయానో ముట్టజెప్పి సహజ సంపదను గద్దల్లా తన్నుకు పోతున్నారు. భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం పెద్దపల్లి గ్రామంలో గల ఇసుక ర్యాంపు పై మాఫియా కన్ను పడింది. ఈ ప్రాంత రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి పేరుతో భారీగా అక్రమాలకు పాల్పడుతున్నారు.




# సంపాదకీయం

## సర్వేలపై ఎన్నికల సంఘం స్పందిచాల్సిందే !

పార్లమెంటుతో పాటు..కొన్న రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నేతలు దూసుకుపోతున్నారు. ఎండల వేడిమి తరుముతున్నా..నేతలు ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఈ నెలరోజులు కష్టపడితేనే అధికారం దక్కుతుందని వారికి తెలుసు. అందుకే అలవికాని హామీలు గుప్పిస్తున్నారు. నగదు బదిలీలపై ఇష్టం వచ్చినట్లు హామీలు ఇస్తున్నారు. అధికారమే లక్ష్యంగా ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. దీనికితోడు ఎన్నికల వేళ.. పార్టీలు, అభ్యర్థులకు అనుకూలంగా సర్వేలు వెలువరిస్తున్నాయి. పార్టీలకు అనుకూలంగా సర్వేలు వస్తున్నాయి. ఫలానా పార్టీ విజయం సాధిస్తుందనో లేక..ఫలానా వ్యక్తి గెలుస్తాడనో సర్వేలు పుంఖానుపుంఖాలుగా వార్తలను వెదజల్లుతున్నాయి. యూట్యూబర్లు ఎవరికి వారు తమకు అనుకూలంగా ఉన్న రీతిలో ప్రచారం సాగిస్తున్నారు. ప్రధానంగా కేంద్రంలోమోడీ నేతృత్వంలోని ఎన్డి 400సీట్లు దక్కించుకుంటుందని కొందరు..కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని కొన్ని సర్వేలు వెల్లడిస్తున్నాయి. సర్వేలన్నీ ఆయా పార్టీలు తమకు అనుకూలంగా చేయించుకుంటున్నవే తప్ప మరోటి కాదు. ఒక్కో ఎంపీ నియోజకవర్గంలో కనీసం 15 లక్షల ఓటర్లు ఉంటే..కేవలం ఓ 5 వేల మందిని కూడా ప్రశ్నించకుండానే సర్వే నివేదికలు తయారు చేస్తున్నారు. కనసీం 5వేల మందినైనా సర్వే చేస్తున్నా రా అంటే అదికూడా అనుమానమే. దీనిని పార్టీల గ్రూపుల్లో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నారు. సామాజిక మాధ్యమాలు విస్తరించిన వేళ..ప్రచారాలకు ప్రాధాన్యం పెరిగింది. మీడియా చానెల్స్, కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో ఫేక్ సర్వేలూ వ్యాప్తి చేస్తున్నారు. ఇలాంటి వాటిని కట్టడి చేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం విఫలం అయ్యింది. సర్వేలపైనా కట్టడి చేయవలిసిందే. వాటిపై ఆంక్షలు ఉండాల్సిందే. లేకుంటే ప్రజల్లో ఓ రకమైన ఫోబియా సృష్టించే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే ప్రజలు ఎవరికి ఓటేస్తారో తెలియదు. ఎవరికి ఓటేయాలో ఆలోచించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా..వారి అభిప్రాయాలను కూడా వీరే వెల్లడిస్తు న్నారు. ఎందుకంటే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో నిత్యం సర్వే రిపోర్టుల పేరుతో ప్రజల్లో ఓ రకమైన భావజాలం నింపే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ సర్వేలు ఎపుడు చేశారో, ఏ ప్రాంతాల్లో చేశారో, ఎంత మందితో మాట్లాడారో కూడా అర్థం కావటం లేదు. ఇలా చేయడం అనుకూల మైనా, ప్రతికూలమైనా ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్న భయంతో నేతలు తలలు పట్టుకుంటున్నారు. కేవలం 5 వేలలోపు మందితో మాట్లాడి ఫలానా నియోజకవర్గంలో ఫలానా పార్టీదే విజయం.. పలనా అభ్యర్థే గెలుస్తున్నాడంటూ సర్వే రిపోర్టులను సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. కొన్ని యూట్యూబ్ చానెళ్లు వీటిని ప్రసారం చేస్తూ పోటీ చేస్తున్న అభ్యర్థులకు కొత్త తలనొప్పులు తెస్తున్నాయి. ఇందులో నిజమెంతో..అబద్ధమెంతో..అభూతకల్పనలు ఇంకెంతో తెలియక నేతలు అయోమయం చెందుతున్నారు. కొన్ని సర్వే ఏజెన్సీలు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఎన్నికల సమయంలో విడుదల చేస్తూ ఇస్తున్నాయి. ఇక ప్రముఖ మీడియా చానెల్ సర్వే రిపోర్ట్ అంటూ సోషల్ మీడియాలో పార్టీలకు చెందిన మీడియా బాధ్యులు కూడా ఫేక్ సర్వే రిపోర్ట్‌లను రెడీ చేసి సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ చానెల్స్ కు ఉన్న క్రెడిబిలిటీతో వీటిని పబ్లిక్ ను ఈజీగా నమ్మించవచ్చన్న ఉద్దేశంతో ఇలా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివన్నీ ఫేక్ అని తెలిసినా ఎన్ఇనకల సంఘం ఇప్పటి వరు వీటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంలో కనీసంగా 15లక్షలకుపైనే ఓటర్లు ఉన్నారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్ గిరిలో అయితే సుమారు 32 లక్షల ఓటర్లు ఉంటారు. యూత్, మహిళలు, కార్మికులు, రైతులు, వృద్ధులు, డైలీ వర్కర్లు, సెటిలర్స్, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వాళ్లు ఇలా ఎన్నో వర్గాల ఓటర్లు ఉండగా కేవలం 5వేల మంది శాంపిల్స్ తో సర్వే చేసి ఓటర్లు ఇలాగే జడ్జిమెంట్ ఇస్తున్నారని చెప్పటం ఎంతవరకు సబబు. ఇదంతా అభ్యర్థులను ప్రభావితం చేయడంతో పాటు, ఓటర్లను మాయలో పడేయమే అవుతుంది. ఇది కరెక్ట్ కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అన్ని వర్గాల ఓటర్లతో మాట్లాడకుండా, నియోజకవర్గంలో ఏం సమస్యలు ఉన్నాయి, గత ఎంపీలు ఏ సమస్యలు పరిష్కరించారో..కొత్తగా ప్రజలు ఎలాంటి పరిష్కారం కోరుకుంటున్నారో ఇందులో ప్రతిఫలించ డం లేదు. నేతలు ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అన్న ప్రశ్నలు లేకుండానే సర్వేలు వదులు తున్నారు. ప్రస్తుత సర్వే రిపోర్ట్‌లు చూస్తుంటే ఇదంతా ఓ పద్ధతి ప్రకారం కొందరి మేలు కోసం చేస్తున్నా రన్న డొల్లతనం బయటపడుతోంది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఉదాహరణలు ఎన్నో బయటకు వచ్చాయి. పోటీ చేయని పార్టీ అభ్యర్థి గెలుస్తున్నాడని సర్వే రిపోర్ట్ లు ఇవ్వడంతో అందరూ అవాక్కయ్యారు. ఇలాంటి ఫేక్ సర్వేలు, విశ్వసనీయత లేని సర్వేల వల్ల న్యూస్ ఏజెన్సీలకు విలువ ఉండటం లేదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఇంటెలిజెన్స్ పేరుతో కూడా ఫేక్ సర్వే రిపోర్ట్‌లు బయటకు వస్తున్నాయి. ఇక ఈ సర్వేలను ప్రముఖ న్యూస్ చానెల్స్ టెలికాస్ట్ చేసినట్లు కూడా వీడియోలు క్రియేట్ చేసి పార్టీల గ్రూప్ లలో సర్క్యులేట్ చేస్తున్నారు. దీంతో ఆయా చానెళ్ల యాజమాన్యాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం గట్టి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి సర్వేలపై ఆంక్షలు విధించాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే సర్వేలను బయటకు రాకుండా కట్టడి చేయాలి. లేకుంటే ప్రజాస్వామ్య భారంతలో వాటి వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ప్రతికూల ఫలితాలు కూడా రావచ్చు. ఈ ఎన్నికలకుముందే త్వరగా ఇలాంటి సర్వేలను నిషేధిస్తూ..ఎన్ఇనకల సంఘం నిర్ణయం తీసుకోవాలి. లేకుంటే ప్రమాదం ఎదర్కోక తప్పదు.

### సుప్రీం కోర్టు
## అసాధారణ నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..**

వెలువరించింది. మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక లైంగిక దాడికి గురై గర్భం దాల్చింది. కాస్త ఆలస్యంగా ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన కుమార్తె 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఈ నెల ఆరంభంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గర్భవిచ్ఛిత్తికి నిరాకరించింది. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ చివరి త్రైమాసికంలో ఉందని.. ఇప్పుడు విచ్ఛిత్తి చేస్తే పూర్తిగా రూపుదిద్దుకున్న పిండస్థ శిశువు జన్మించే అవకాశముందని అభిప్రాయపడింది. ఈ మేరకు బాలిక తల్లి పిటిషన్‌ను ఏప్రిల్ 4వ తేదీన కొట్టేసింది. ఈ తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ముంబయిలోని సియాన్ ఆసుపత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో చెప్పాలని సూచించింది. దీనిపై మెడికల్ బోర్డు న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది. 'ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తితో కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించ డం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది' అని ఆ నివేదికలో పేర్కొంది. దీన్ని పరిశీలించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. ఈ కేసులో బాధితురాలికి సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేయాలని సియాన్ ఆసుపత్రి డీన్ ఆదేశించింది.సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్నవారు, అత్యాచారా బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంది. ఆ సమయం దాటితే న్యాయస్థానం అనుమతి తప్పనిసరి.



## ఇంటర్ తరవాత మూడేళ్ల లాకోర్సు

**మొదటిపేజీ తరువాయి..**

వ్యక్తంచేసింది. ఇందులో ఆలోచించడానికి ఏం లేదని, ప్రస్తుత కోర్సు విధానం సరిగ్గానే ఉందని తేల్చి చెప్పింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు నిరాకరించింది.

ప్రస్తుతం.. డిగ్రీ పూర్తి చేసినవారు మూడేళ్ల లా కోర్సులో, ఇంటర్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులైనవారు అయిదేళ్ల లా కోర్సులో చేరడానికి అర్హులు. అయితే, ఇంటర్ తర్వాత నేరుగా మూడేళ్ల కోర్సుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీని నియమించేలా కేంద్రం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ పిటిషన్ దాఖలు చేశారు. మేధావులైన విద్యార్థులు మూడేళ్లలోనే న్యాయవాద కోర్సును పూర్తి చేయగలరని, ప్రస్తుత విధానం వల్ల అయిదేళ్ల కోర్సుతో వారికి సమయం వృథా అవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల పేదలు, ముఖ్యంగా అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 'మూడేళ్లు కూడా ఎందుకు..? హైస్కూల్ పూర్తవగానే నేరుగా లా ప్రాక్టీస్ మొదలుపెట్టేయండి' అంటూ పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వాస్తవానికి న్యాయవిద్యకు ఐదేళ్ల కోర్సు కూడా తక్కువే. అయితే ప్రస్తుత విధానం సరిగ్గానే పనిచేస్తోంది. దీనిపై ఆలోచించడానికి ఏం లేదు. ఇక, ప్రస్తుతం జిల్లాస్థాయి న్యాయవ్యవస్థల్లో 70శాతం మంది మహిళలు ఉన్నారు. రానున్న రోజుల్లో మరింతమంది ఇందులో చేరుతారు' అని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని ఆదేశించింది.

## అట్టహాసంగా 'పద్మ' అవార్డులు

**మొదటిపేజీ తరువాయి..**

భజన–గాయకుడు కాలూరామ్ బమానియాకు పద్మశ్రీని అందజేశారు. ఇక వైద్యరంగంలో తేజస్ మధుసూదన్ పటేల్‌కు పద్మభూషణ్, వాణిజ్యం, పరిశ్రమల రంగంలో సీతారాం జిందాల్‌కు పద్మభూషణ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. ఇక ఈ కార్యక్రమంలో పద్మవిభూషణ్ పురస్కారాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 25న ఈ జాబితాను ప్రకటించింది. ఈ ప్రకటనలో భాగంగా ఐదుగురికి పద్మ విభూషణ్ లు, 17 మందికి పద్మభూషణ్ లు, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు సినీ నటుడు కొణిదెల చిరంజీవికి కూడా పద్మవిభూషణ్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. పురస్కారాల గ్రహీలను చప్పట్లతో ప్రధాని మోడీ అభినందించారు. పద్మవిభూషణ్ పురస్కారాన్నిమాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 25న ఈ జాబితాను ప్రకటించింది. ఈ ప్రకటనలో భాగంగా ఐదుగురికి పద్మ విభూషణ్ లు, 17 మందికి పద్మభూషణ్ లు, 110 మందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగు సినీ నటుడు కొణిదెల చిరంజీవికి కూడా పద్మవిభూషణ్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ లిస్ట్ లో మన తెలుగు వారు నారాయణపేటకు చెందిన బుర్ర వీణ వాద్యకారుడు దాసరి కొండప్ప, జనగాంలోని చిందు యక్షగానం రంగస్థల కళాకారుడు గడ్డం సమ్మయ్య లకు పద్మశ్రీలు, అలాగే కళా రంగానికి చెందిన ఎ.వేలు ఆనందాచారి కూడా వారే. సాహిత్యం %ఴ% విద్యా రంగంలో కేతావత్ సోమ్‌లాల్, కూరెళ్ల విట్టలాచార్యలకు కూడా ఈ అవార్డ్స్ దక్కనున్నాయి. ఏపీ నుంచి తొలి మహిళా హరికథా వ్యాఖ్యాత ఉమా మహేశ్వరి కూడా అవార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో జన్మించిన చిరంజీవి.. నటనపై ఆయనకు ఉన్న అమితమైన ఆసక్తితో మద్రాసు వెళ్లారు. అక్కడ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లో చేరి శిక్షణ పొందిన చిరంజీవి.. తొలిగా పునాదిరాళ్లు సినిమాలో నటించారు. కానీ.. నటుడిగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం మాత్రం ప్రాణం ఖరీదు. సినీరంగంలో చిరంజీవి చేసిన కృషిని గుర్తించిన కేంద్రం.. రెండోసారి పద్మ అవార్డుతో సత్కరించనుంది. 2006లో చిరంజీవిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. రాజకీయాల్లో విశేష సేవలందించారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే రాజకీయాల్లో ఆయన చురుగ్గా ఉండేవారు. విద్యార్థి రాజకీయాల నుంచి ఉపరాష్ట్రపతిగా ఎదిగిన ఆయన.. దేశ ప్రజలకు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా కేంద్రం పద్మ విభూషణ్ ను ప్రకటించింది. 46 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతిగా పనిచేశారు. 1998 నుంచి 2017 వరకూ ఎంపీగానూ సేవలందించారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయిస్తా

**మొదటిపేజీ తరువాయి..**

త్వరలో తెరిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వీలైతే సెప్టెంబరు 17లోపు చక్కెర కర్మాగారాలను తెరిపించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. గతంలో 2014 ఎన్నికల సమయంలో కవిత ఎంపీగా ఎన్నికకాక ముందు వంద రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి చేయలేదని అన్నారు. అందుకే చైతన్యవంతం గల నిజామాబాద్ రైతులు కవితను, ఆమె జెండాను 100 మీటర్ల లోతులో పాతిపెట్టి.. 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా భయపడే పరిస్థితికి తెచ్చారని అన్నారు. వెనకటికి ఎవడో తాతకు దగ్గు నేర్పినట్లుగా రైతులను మభ్యపెట్టేటట్లుగా స్పైసెస్ బోర్డును పసుపు బోర్డుగా నమ్మబలుకుతున్నారని అన్నారు. నిజామాబాద్ రైతులకు అండగా వారి గళాన్ని పార్లమెంటులో వినిపించడం కోసం జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రభుత్వం ఏర్పడుతుందని.. ఆ ప్రభుత్వంలో జీవన్ రెడ్డి వ్యవసాయ మంత్రి అవుతారని రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించి మరీ జీవన్ రెడ్డిని వ్యవసాయ మంత్రిని చేసే బాధ్యత నాదే అని అన్నారు. చక్కెర కర్మాగారాన్ని, పసుపు బోర్డును తెచ్చే సత్తా జీవన్ రెడ్డికి ఉందని అన్నారు. అంతకుముందు ఆదిలాబాద్ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'త్వరలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం. కొమురం భీం ఆశయ సాధనకు కృషి చేస్తాం. ఇంద్రవెల్లి ప్రాంతంలో స్మృతి వనం నిర్మిస్తాం. కుప్తి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేశాం. తుమ్మడి హట్టి వద్ద ప్రాణహిత నదిపై చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాం. దానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెడతాం అని వివరించారు. కాంగ్రెస్ ను పడగొట్టిన, ఓడ గొడితే పేద ప్రజలకు నష్టం. గల్లీలో ఉన్న కేసీఆర్, ఢిల్లీలో ఉన్న మోదీ మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారు. కేసీఆర్ ను మోదీని వంద అడుగుల లోతులో బొందపెట్టాలి, నడి రోడ్డులో ఉరి తీయాలి అన్నారు. వీళ్లిద్దరూ తోడు దొంగలు. వీళ్ళను బండ కేసి కొట్టాలన్నారు. ఆదిలాబాద్ లో ఇక్కడి విద్యార్థుల కోసం యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. ఆదిలాబాద్ లో సీసీఐ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం. ఆర్టీసీ బస్సులో మహిళకు ఉచిత ప్రయాణం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ది. ఇప్పటిదాకా రూ.1300 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించాం. రాజీవ్ ఆరోగ్య శ్రీని కేసీఆర్ రిమ్మ మత్తులో నిర్లక్ష్యం చేశారు. మన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మోదీ కూలగొట్టాలని చూస్తున్నాడు. 40 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నాం. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత పథకాన్ని చూసి కేసీఆర్, మోదీ కండ్లు మండుతున్నాయి. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే ఈ పథకాలు అమలు అవుతాయా ఆలోచించండి' అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఒక్కోసారి ఓటమి కూడా గెలుపుకు పునాది వేస్తుందని చెప్పారు సీఎం. తాను 2018 ఎన్నికల్లో ఓడిపోతే మాల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచి కాంగ్రెస్ అధిష్టానాన్ని ఆకర్షించి... పీసీసీ చీఫ్, సీఎం అయ్యాయని గుర్తుచేశారు. జీవన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయారని ఎంపీగా ఆయనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆరో గ్యారంటీ రుణమాఫీ పథకం చేపట్టేలోపే.. ఎన్నికల కోడ్ వచ్చిందని.. ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం హామీ ఇచ్చారు. ఆగస్టు15 లోపు రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. రైతులు ఎంత పంట పండించిన 500 రూపాయిలు బోనస్ ఇచ్చి ప్రతి గింజ కొంటారని తెలిపారు. ప్రధాని మోడీ ఓటమి భయంతోనే మతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. హిందువుల ఆస్తులు ముస్లింలకు పెడతామని మోడీ తప్పుడు ప్రచారం చేస్తున్నారనని చెప్పారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నం చేస్తోంది ఆరోపించారు. దేశాన్ని మత సామరస్యానికి చిహ్నంగా ఉండేలా రాజ్యాంగం చేసిందన్నారు సీఎం.






## దేశంలో ఏకగ్రీవమైన తొలి లోక్‌సభ స్థానం

న్యూఢిల్లీ,ఏప్రిల్22: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే బీజేపీ ఖాతాలో తొలి విజయ వచ్చి చేరింది. గుజరాత్ లోని సూరత్ స్థానం ఏకగ్రీవం కానుంది. ఈ నియోజకవర్గం నుంచి బీజేపీకి పోటాగా కాంగ్రెస్ అభ్యర్థి దాఖలు చేసిన నామినేషణ తిరస్కరణకు గురైంది. దీంతో బీజేపీ అభ్యర్థి ముకేశ్ దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సౌరభ్ పార్ది ఆయనకు సర్టిఫికేట్ అందించారు. గుజరాత్ లోని సూరత్ లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున నీలేశ్ కుంభనీ ఇటీవలే నామినేషన్ దాఖలు చేశారు. అయితే దాన్ని పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారం ఆదివారం నీలేశ్ కుంభనీ నామినేషన్ ను తిరస్కరించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన నేతల సంతకాల్లో అవకతవకలు ఉన్నట్లు గుర్తించిన ఆర్వో ఆయన నామినేషన్ ను తిరస్కరిస్తున్నట్లు వెల్లడించారు. నీలేశ్ కుంభనీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ దాఖలు చేసిన మరో నామినేషన్ కూడా చెల్లనిదిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. అయితే ఈ సూరత్ స్థానంకు వీరితో పాటుగా మరో 8 మంది అభ్యర్థిగా నామినేషన్లను దాఖలు చేశారు. కాగా, వారంతా నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజైన సోమవారం.. వారు దాఖలు చేసిన నామినేషన్లను ఉపసంహరించుకొని పోటీ నుంచి వైదొలగతున్నట్లు ప్రకటించారు. అయితే నామినేషన్ ఉపసంహరించుకున్న వారిలో బీఎస్పీ అభ్యర్థి కూడా ఉండడం గమనార్హం. కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురి అవ్వడం, మిగిలిన వారు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో బీజేపీ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ముకేశ్ దలాల్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవం కావడంతో ప్రస్తుతం ఈ స్థానంలో పోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదు. దీంతో ప్రధాని మోదీకి సూరత్ తొలి విజయాన్ని అందించింది అంటూ.. గుజరాత్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సీఆర్ పాటిల్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

## కేరళలో బర్డ్‌ఫ్లూ కలకలం

**మొదటిపేజీ తరువాయి..**

కాకుండా అడ్డుకుంటున్నారు. కేరళ రాష్ట్రంలోని ఆలప్పుళా జిల్లాలోని కుట్టనాడులో బర్డ్‌ఫ్లూ కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులు వచ్చిన కిలోమీటరు దూరంలోని కోళ్ళఫారాల్లో కోళ్ళతో పాటు కోళ్ళ ఉత్పత్తులను నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ రాష్ట్ర సరిహద్దులకు ఆనుకునివున్న గ్రామాల్లో నిఘా పెట్టారు. ఇందులో భాగంగా రెండు రాష్ట్రాల మధ్య ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే సరకు రవాణా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కేరళ నుంచి రాష్ట్రానికి వచ్చే అన్ని రకాల కోళ్ళ ఉత్పత్తులను తిప్పి పంపుతున్నారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ కేసులు ప్రబలకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, కూరగాయలు, ఇతర కిరాణా సరకులతో వచ్చే వాహనాలను కూడా తనిఖీ చేస్తున్నారు. ఈ వాహనాల టైర్లకు క్లోరిన్ డై ఆక్సైడ్ అనే రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. ఇందుకోసం ఒక పశు సంవర్ధక శాఖ అధికారి, ఒక అసిస్టెంట్, క్రిమి సంహారిణి పిచికారి చేసే ఇద్దరు సిబ్బంది సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు నిత్యం విధుల్లో ఉంటున్నారు. కేరళ నుంచి కన్నియాకుమారికి వచ్చే వాహనాలను తనిఖీ చేసేందుకు వీలుగా కుమరి జిల్లా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక చెక్ పోస్టులను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. పడందాలుమూడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో గట్టి నిఘా పెట్టారు. ఇక్కడ మూడు బృందాలుగా పశుసంవర్ధక శాఖ అధికారులు డ్యూటీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో కోళ్ళపరిశ్రమకు పెట్టింది పేరైన నామక్కల్‌లోని కోళ్ళఫారాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అన్ని కోళ్ళఫారాల వద్ద క్రిమిసంహార మందులను పిచికారి చేస్తున్నారు. ఈ ఒక్క జిల్లాలోనే దాదాపు ఆరు కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ కోళ్ళఫారాలకు దాణా తీసుకొచ్చే వాహనాల టైర్లకు క్రిమి సంహార మందు పిచికారి చేసిన తర్వాతే లోనికి అనుమతిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఒక్క బర్డ్‌ఫ్లూ కేసు కూడా నమోదు కాలేదని కోళ్ళఫారం యజమానులు అభిప్రాయపడుతున్నారు.



### అకాల వర్షాలతో
## పంటలకు నష్టం

**మొదటిపేజీ తరువాయి..**

పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల వారీగా సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై సర్వే పూర్తయిందని, రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటానికి ఎన్నికల సంఘం అనుమతి కోరినట్లు తెలిపారు. ఇంతవరకు అనుమతి రాలేదని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని... మరోమారు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు కాగా వానాకాలం సీజన్‌కు సరఫరాచేసే పచ్చిరొట్ట విత్తనాల టెండర్ల నిర్వహణకు అనుమతి ఇచ్చినందుకు ఎన్నికల సంఘానికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో 2,200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. వరి, మొక్కజొన్నతోపాటు ఉద్యాన పంటలు కూడా దెబ్బతిన్నట్లు తెలిపారు. రంగారెడ్డి, నిర్మల్, జనగామ జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు 920 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు మరో నివేదికలో పేర్కొన్నారు. అంటే రెండు రోజుల్లో కలిపి 3,120 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. మెదక్, పెద్దపల్లి, వనపర్తి, జగిత్యాల, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ములుగు, మహబూబాబాద్.. తదితర జిల్లాల్లో కూడా అకాల వర్షాలతో పంటనష్టం జరిగింది. ఈ వివరాలను కూడా వ్యవసాయశాఖ అధికారులు సేకరిస్తున్నారు. పంట నష్టంపై రైతులవారీగా వివరాలను సేకరించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతు పేరు, పంట పేరు, సర్వే నంబరు, జరిగిన పంట నష్టం, పట్టాదారు పాసుపుస్తకం ఖాతా నంబరు, బ్యాంకు అకౌంట్ నంబరు, ఐఎ?ఫఎ?ససీ కోడ్, బ్యాంకు పేరు.. తదితర సమగ్ర వివరాలు సేకరించే పనిలో వ్యవసాయశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి క్రాప్ బుకింగ్ యాప్‌లో సాగు వివరాలు నమోదు చేశారు. ఆ వివరాల ఆధారంగా రైతుల వారీగా సర్వే చేస్తున్నారు. వడగళ్లు, గాలి దుమారాలు, అకాల వర్షాలతో నష్టపోయిన పంటల వివరాలపై రెండు, మూడు రోజుల్లో సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి.





**CHANGE OF NAME**

I, **D.JANARDAN S/O BAPUR RAO (Old name)** born on 11-06-1982 at Jainath hereby changing my name and henceforth in future I would be known as **DESHETTI JANARDHAN S/O BAPU RAO (New Name)** R/o HNo. 8-58/6 Jainad, Adilabad-504309, Telangana.

**DECLARANT.**
**DESHETTI JANARDHAN**
**S/O BAPU RAO**

**Place: Jainad**
**Date : 18-04-2024**

## ఘనంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వార్షికోత్సవ వేడుకలు

మందమర్రి , ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి) : ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం మందమర్రి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి



మాట్లాడుతూ.. యువత చెడు మార్గంలో వెళ్తున్న తరుణంలో.. సేవ మార్గం ఎంచుకొని యువతకు ఆదర్శంగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరినీ అభినందించారు. అనంతరం సీఐ చేతుల మీదుగా టీ షర్ట్స్ ఆవిష్కరణ, సొసైటీకి సహకరించిన దాతలకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం సొసైటీ అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్ లు మాట్లాడుతూ.. సభ్యులకు 5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇప్పటి వరకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు నదిపట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, జావిద్ పాషా, గోపాల్, అన్వేష్, మిత్ర బృందం ఎం. తిరుమల రెడ్డి, సునార్కర్ రాంబాబు, రాయబారపు కిరణ్, షేక్ షబ్బర్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎంపీఎల్ క్రికెట్ పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేత

మందమర్రి , ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా ప్రీమియర్ లీగ్ ఫైనల్ విజేతలకు అంజనీపుత్ర యాజమాన్యం బహుమతులు అందజేయడం జరిగింది. పాత మంచిర్యాల మున్సిపల్ గ్రౌండ్ లో గురూస్ క్రికెట్ అకాడమీ వారు ఐపీఎల్




తరహాలో 8 ఫ్రాంచైజీ లను తీసుకొని 170 మందిని వేలం పాట ద్వారా ఎంపిక చేసుకొని గత పది రోజుల నుండి నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో ఫైనల్ కు చేరిన సీఎస్కే వర్సెస్ ఆర్సీబి టీమ్స్ లో విన్నర్స్ కు రూ. లక్ష నగదు బహుమతిని అంజనీపుత్ర యజమాని గుర్రాల శ్రీధర్, పిల్లి రవి, రావుల ఉప్పలయ్య లు అందజేశారు. రన్నర్స్ కు రూ.50 వేల నగదు బహుమతిని తవక్కల్ విద్యాసంస్థల యజమాని అబ్దుల్ అజీజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తూముల నరేష్, 9వ వార్డు కౌన్సిలర్ బోలిశెట్టి కిషన్, తూముల ప్రభాకర్, ఎంపిఎల్ ఆర్గనైజర్స్ బింగి దుర్గాప్రసాద్, బింగి శివకిరణ్, వైద్య ప్రశాంత్, శ్రీను, సతీష్, రాకేశ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా దేవాలయ వార్షికోత్సవం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం 24వ వార్షిక కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం ఆలయ ప్రాంగణంలో సాయినాథుడికి ప్రత్యేక అభిషేకము, హెూమము, తీర్థప్రసాదాలు, హారతులు భక్త బృందంచే భజన కార్యక్రమలు, పల్లకి సేవ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ మాట్లాడుతూ దేవాలయం 24 సంవత్సరాల వార్షిక మహెూత్సవ కార్యక్రమాన్ని శాస్త్ర యుక్తంగా షిరిడి సాయి నాధుడికి సమస్త భక్తుల సహకారంతో అనేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.భక్తిశ్రద్ధలతో బాబాను నమ్మి పూజించినచో సేవించినచో భక్తుల కోరికల్ని సాయి బాబా నెరవేరుస్తున్నాడని ఆ నమ్మకంతో భక్తులు దేవాలయ అభివృద్ధికి పాల్పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్సి ఎస్టి ఉపాధ్యాయ సంఘం నాయకులు

నిర్మల్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి )
జిల్లా కేంద్రంలో సిటీ కన్వెన్షన్ హాల్ లో ఆడే మమత మోహన్ నాయక్ పీజీ హెడ్మాస్టర్ వారి కూతురు నిఖీత ప్రవీణ్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించినవారు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు నాయక్ ధర్మాజీ చందని మాలవత్ రవీందర్ నాయక్ జైలర్ ప్రకాష్ నాయక్ రామచంద్రనాయక్ ఎల్ రామదాస్ నాయక్ డాక్టర్ గబ్బర్ సింగ్ నాయక్ నెహ్రూ నాయక్ గబ్బర్ సింగ్ నాయక్ బద్దు నాయక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య మంత్రి రేవంత్‌వి సబ్జెక్టులేని విమర్శలు

### ఇంద్రవెల్లి లో ఆదివాసీల హం తకులు కాంగ్రెసోల్లే
### దమ్ముంటే నా పై అవినీతి మరక ఉంటే బయట పెట్టాలి
### అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజాజ్యోతి)
అదిలాబాద్ ఎన్నికల సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్య ర్థి గోడం నగేష్ తీవ్రంగా ఖండిం చారు. 30 ఏళ్ల స్వచ్ఛమైన నా రాజకీయ జీవితంపై ఏమి మా ట్లాడాలో తెలియక సబ్జెక్టు లేని విమర్శలు చేస్తున్నారని అన్నా రు. ఇంద్రవెల్లి హంతకులే ఎన్ని కల సందర్భంగా ఈరోజు సంతా ప సభలు పెడుతు ఆదివాసుల ఓట్ల కోసం ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని ఉ ద్దేశించి ఎద్దేవ చేశారు. రేవంత్ రెడ్డి అదిలాబా ద్ ఎన్నికల ప్రచార సభలో త ప్పుడు మాటల చెప్పి ఓట్లు దం డుకోవడానికి ప్రయత్నిస్తున్నా రని, అసెంబ్లీ ఎన్నికల్లో అధికా రంలోకి వస్తే డిసెంబరు 9 న ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగం గా రాష్ట్ర ప్రజలకు చెంపలేసు కుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 1981లో అమాయక ఆదివాసులను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆదివా సుల ఓట్ల కోసం సంతాపాలు నిర్వహిస్తు కపట నాటకాలు ఆడుతు సిగ్గు లేకుండ వ్యవహా



రిస్తుందని, కాని ఆనాటి భయానక పరిస్థితులను, ఆనా టి కాంగ్రెస్ పార్టీ క్రూరత్వాన్ని ఆదివాసుల ఎప్పటికీ మరువ లేరని అన్నారు. రేవంత్ రెడ్డి తాను మంత్రిగా ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉన్నప్పుడు ఏమి చేయలేదనే అసత్య ప్రచారాల ను లేవనెత్తుతున్నారని కాని ఏకంగా నెదర్లాండ్స్ దేశం నుం డి విద్యా, వైద్యం, వ్యవసా యానికి ప్రత్యేక నిధులు తీసు కొచ్చిన చరిత్ర నాదని కావా లంటే ముఖ్యమంత్రిగా ఉ న్న రేవంత్ రెడ్డి సచివాలయంలో రికార్డులను ఒక సారి తిరిగేసి పరిశీలించాలని కొరారు. ఆది వాసి దొరగా నన్ను పేర్కొన్న రేవంత్ రెడ్డి ఆదివాసులు ఎప్ప టికీ విద్యావంతులు కావద్దనే, హుందాగా బతకవద్దనే కుట్ర పూరిత ధోరణిలో కనిపిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1986 వరకు 40 సంవత్సరాల పాటు ఆదివాసులను చదువు కు దూరంగా ఉంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తుచే శారు. ఎప్పుడైతే రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ముగిసి, టీడీపీ ప్రభుత్వం ఏర్పడిందో అప్పుడే రాష్ట్రంలో ఆదివాసుల కు విద్యా సదుపాయాలు మె రుగై విద్యావంతులయ్యారని, ఉద్యోగాలు దొరికాయని అన్నా రు. నేను 30 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్నానని, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ప్రత్యేక నిధులతో ఈ ప్రాంతం లో అభివృద్ధి చేపట్టినప్పుడు రేవంత్ రెడ్డి అనే వ్యక్తి ఎక్కడు న్నాడో కూడ తెలియదని ఎద్దే వా చేశారు. నా 30 సంవత్సరా ల రాజకీయ జీవితంలో ఎక్కడై న, ఏదైనా అవినీతి మరక ఉంటే, అక్రమాలు జరిగి ఉంటే బయటపెట్టాలని చాలెంజ్ చేశా రు. అంతేకాని సబ్జెక్టు లేని విమ ర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అదిలాబాద్ పార్లమెంట్ స్థానంతో పాటు రా ష్ట్రంలో 14 స్థానాలలో గెలువ బోతున్నామని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రె స్ ఓడిపోతుందని అదిలాబాద్ వేదికగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకు న్నారని, పార్ల మెంట్ ఇంచార్జ్, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు.అదిలాబాద్ లో జరి గిన బహిరంగ సభా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పా ర్లమెంట్ ఎన్నికలలో ఓడి పో తున్నామనే విషయాన్ని ఒప్పు కున్నారని అన్నారు. అదిలాబా ద్ కేంద్రంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి హెూదాలో రాష్ట్రానికి ఉపయోగపడే మా టలు మాట్లాడుతాడనుకున్న ముఖ్యమంత్రి ఎలాంటి అర్థం పర్థం లేని మాటలు మాడ్లాడి పార్లమెంట్ ఎన్నికలలో ఘోర ఓటమి చవిచూడబోతుందనే అదిలాబాద్ వేదికగా సంకేతా లు ఇచ్చాడని అన్నారు. 6 గ్యా రంటీల అమలులో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా పార్లమెంట్ ఎన్నికలలో ఓడిపోతే 6 గ్యారెంటీల పై ఆశ లు వదులుకోవాలని బెదిరించే రాజకీయాలను చేస్తుందని అన్నారు. ఆగస్టు 15న రుణ మాఫీ చేస్తే రైతులు సెప్టెంబర్ లో వ్యవసాయ పనులను ప్రా రంభించాలా అని ప్రశ్నించారు. అన్ని సర్వేలలో అదిలాబాద్ స్థానంతో సహా రాష్ట్రంలో మెజా రిటీతో స్థానాలను బీజేపీ గెలవ బోతుందని వెల్లడైందని, కాంగ్రె స్ అంతర్గత సర్వేలో సైతం ఇదే విషయం బహిర్గతం కావడంతో ఏమి చేయాలో తోచని పరిస్థితి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్థంపర్థం లేని మాటలు మా ట్లాడుతున్నారని ఎద్దేవ చేశా రు.

## మార్క్సిస్టు మహెూపాధ్యా యులు కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకై పోరాడుదాం

### సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బి వెంకట్ నారాయణ
### సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ 55వ ఆవిర్భావ దినోత్సవ సభ

ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి )
మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అదిలాబాద్ పట్టణంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యాలయం కొమురం భీం భవన్ లో ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి, ఆవిర్భావ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు %దీ%.వెంకట నారాయణ మాట్లాడుతూ,దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమొక్రసీ పోరాడుతుందని ఆయన అన్నారు. మార్క్సిస్టు మహాపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమానలకు గురవుతుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కన్వీనర్




దుర్గం. కళావతి,జిల్లా నాయకులు గౌరాల సుభాష్, వామన్, ఎర్రజి హరీష్,జిల్లా నాయకులు శ్రీశాంత్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా,బెల్ట్ షాపులను రద్దు చేయాలి

### ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి

నిర్మల్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి)
ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) ఆధ్వర్యంలో నిర్మల్ ఎక్సైజ్ కార్యాలయంలో,సీఐ కి సోమవారం రోజు వినతి పత్రం ఇవ్వడం అయినది ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మద్య పానం నిషేధించి బెల్టు షాపులను రద్దు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, బెల్ట్ షాపులను రాష్ట్రవ్యాప్తంగా వెంటనే మూసివేయాలని గతంలో ఉన్న టిఆర్ఎస్ బెల్ట్ షాపులకు పర్మిషన్లు ఇస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే బెల్టు షాపులను రద్దు చేస్తామని హామీ ఇచ్చింది గెలిచిన తర్వాత ఇప్పటివరకు రద్దు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా బెల్ట్ షాపులను రద్దు చేయాలని గ్రామాలలో పేదలకు త్రాగడానికి మంచి నీళ్లు పాఠశాలలు ఆసుపత్రులు,లేవు కానీ ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు ఉన్నాయి అని మండిపడ్డారు.ఈ బెల్ట్ షాప్ ల వల్ల సంసారాలు భార్యాభర్తల మధ్య గొడవలు అనునిత్యం జరుగుతూనే ఉన్నాయి అయినా ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం పేదల స్థితిగతులను ఆరోగ్య పరిస్థితులను పట్టించుకోవడంలేదని పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నార నీ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం




ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు జి గంగామణి ,లక్ష్మి, సిహెచ్ కవిత ,తశ్రీన్, విజయలక్ష్మి ,సునీత, మంజుల, రాధ ,తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ 154 వ జయంతి ఉత్సవాలు

### ఘన నివాళులు అర్పించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

నిర్మల్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి )
ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ జయంతి ని ఘనంగా జరిపారు..ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నామత్కర్ నవీన్ మాట్లాడ్తు భారత యువ కిషోరం. షాహిద్ భగత్ సింగ్ గురువు




గా భావించింది. లెనిన్ ను,భగత్ ఉరి కంభం ఎక్కేకొన్ని గంటల ముందు నుంచి ఉరి కంభం ఎక్కే వరకు చదివిన పుస్తకం లెనిన్ దే..ఐక్య సంఘటన నిర్మాణంలో ఎత్తుగడలే కీలకం అని కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం మధ్య ఐక్య సంఘటన ను ప్రతిపాదించిన లెనిన్. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడి తీవ్రతరం అయ్యేకొద్దీ నష్టపోతున్న ఫీడిత తరగతులే కార్మిక వర్గ స్వభావ0ను సంతరించుకుంటారు. వారే ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేఖంగా ప్రజాతంత్ర హక్కుల కోసం పోరాడుతారని అన్నారు 154 జయంతి సందర్భంగా జోహార్లు. అర్పించారు. ఐక్య సంఘటన నిర్మాణంలో ఎత్తుగడలే కీలకం అని కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం మధ్య ఐక్య సంఘటన ను ప్రతిపాదించిన లెనిన్. సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడి తీవ్రతరం అయ్యేకొద్దీ నష్టపోతున్న ఫీడిత తరగతులే కార్మిక వర్గ స్వభావ0ను సంతరించుకుంటారు. వారే ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేఖంగా ప్రజాతంత్ర హక్కుల కోసం పోరాడతారన్న లెనిన్ కార్మిక కర్షిక ఐక్యత గురుంచి , విప్లవ కార్యాచరణలో కార్మిక వర్గ అగ్రగామిగా పార్టీ నిర్మాణ ఆవశ్యకత గురుంచి నొక్కి చెప్పిన లెనిన్ ప్రపంచ వ్యాపిత పెట్టుబడి దారి వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న తీరును కార్ల మార్క్స్ వివరిస్తే పెట్టుబడిదారీ వ్యవస్థ గుత్తపెట్టుబడి దారి వ్యవస్థగా, గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్య వాద వ్యవస్థగా అభివృద్ధి చెంది ఫైనాన్స్ పెట్టుబడిగా దాని రూపాంతరం ఎలా మార్పు చెందుతుందనే క్రమంను వివరించిన లెనిన్ . అభివృద్ధి చెందుతున్న దేశాల వనరులను ,సంపదను దోచుకోవడమే సామ్రాజ్య వాద దేశాల స్వభావం అని నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలలోనే సోషలిజం సాధ్యం అన్న సాంప్రదాయ అభిప్రాయం తప్పు అని సామ్రాజ్య వాద వ్యవస్థ అభివృద్ధి చెందుతూ ఉన్నదశలో పెట్టుబడి దారీ వ్యవస్థ అనుసరించే విధాన0 వలన పెరిగే అసమాన అభివృద్ధి వల్ల వెనుకబడిన దేశాలలో కూడా సోషలిజం సాధించడం సాధ్యమే అని నిరూపించిన లెనిన్.. ,భారత దేశ విముక్తి కై పోరాడాలి అని చేయూత ఇచ్చిన లెనిన్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉప్పరి సత్యం, సతీష్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి

నిర్మల్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి)
సిపిఐ( ఎం ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల భగత్ సింగ్ భవన్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కే రాజన్న పథకాన్ని ఆవిష్కరించి



,కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ చరిత్ర గతిని మార్చిన శ్రామిక వర్గం మరియు అణిచివేతకు గురైన కష్టజీవుల ప్రియమైన నేత కామ్రేడ్ లేనిన్ 1870 లో జర్మనీ దేశంలో జన్మించారు న్యాయం మరియు సమానత్వం కోసం చేసిన పోరాటం శ్రమజీవుల కలలను సాధ్యం సోషలిజం నిర్మాణ పోరాటల మార్గాన్ని తను విప్లవ కమ్యూనిస్టులు మరిత పెట్టుదలతో దుండ దీక్షతో పోరాడవలసిన అవసరంను అతని పుట్టినరోజు వెనుక గుర్తుచేస్తుంది దోపిడికి గురవుతున్న పీడిత వర్గాలు తమ పోరాటం కొనసాగించాలని కార్మిక వర్గానికి ప్రజానీకానికి ఈరోజు లేనిన్ జయంతి సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతుంది మతోన్మాత్మానికి వ్యతిరేకంగా పోరాడి ఆయన చేసిన శ్రమకు వారికి నివాళులు అర్పించినట్టు అయితామని ప్రజానీకానికి పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కే లక్ష్మి, శ్యామ్ రావు, రాజు, లక్ష్మణ్ , పుష్ప, లక్ష్మి, పి ఓ డబ్ల్యు మడవి రేణుక, ఐ ఎఫ్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోషలిస్టు విప్లవ సాధకుడు లెనిన్ జయంతి

### జోహార్ కామ్రేడ్ లెనిన్: ప్రజా సంఘాలు

నిర్మల్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి )
నిర్మల్ లోని ప్రజా సంఘాల కార్యాలయం లో లెనిన్ జయంతి ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ మానవులుగా పుట్టడం అనేది ఒక




యాదృచ్ఛిక సంఘటన. జీవించడం మాత్రం యాదృచ్ఛికంగా ఉ ండకూడదు,ఒక లక్ష్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసే వారే చరిత్రలో నిలిచిపోతారు. మత గ్రంథాల్లో, కాల్పనిక కథల్లో ఉండే ఊహల స్వర్గాన్ని సోషలిస్టు విప్లవం జయప్రదం చేయడం ద్వారా రష్యన్ ప్రజల కాళ్ల దగ్గరికి (స్వర్గాన్ని) ఈడ్చుకొచ్చిన మహనీయుడు. విప్లవ సాధకుడు, మొదటి కార్మిక వర్గ రాజ్య స్థాపకుడు ,ఆచరణ వాది కామ్రేడ్ లెనిన్ జయంతి నేడు ఆయనకు విప్లవ జోహార్లు.లెనిన్ జీవితం ప్రపంచ మానవాళికి, ముఖ్యంగా కార్మికులకు ,యువతరానికి ఆదర్శప్రాయం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ నాయకులు పోశెట్టి, మున్సిపాలిటీ సీఐటీయూ నాయుకులు రజిత, రైతు నాయకులు నాగేల్లి నర్సయ్య,యువ నాయకులు నవీన్,సత్యం,పట్టణ నాయకులు మజీద్,సాయిరెడ్డి లు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావారాలపై అబ్కారి శాఖ దాడులు

నేరడిగొండ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)
మండలం లోని దర్భ తాండ, సాకిరియా నాయక్ తాండ , బంధం, గౌలిగూడ, ఆయా గ్రామాలలో సోమవారం ఇచ్చోడా ఎస్సై విజయలక్ష్మి, ఆధ్వర్యంలో నాటు సారా స్థావరాలపై ముకుమ్మడిగా దాడులు నిర్వహించి తయారు చేస్తున్న గ్రామాలలోని వ్యక్తులను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని దర్భతాండ గ్రామంలో ధనరాజ్, గుడుంబా తయారు చేస్తుండగా 7 లీటర్ల నాటు సారా 200 లీటర్ల ఇప్పపువ్వు పానకం పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి ఇద్దరినీ ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేసినట్టు ఇచ్చోడ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి,తెలిపారు ఆమె మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా నాటు సారా తయారు చేసిన వాటికి సంబంధించిన సామాగ్రి ఉంచిన చట్టరీత్యా నేరమని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ బాపూరావు, కానిస్టేబుల్స్ సంధ్య,మౌనిక, మంజుల, లలు పాల్గొన్నారని ఎస్సై తెలిపారు.



## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ

నిర్మల్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి )
అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆత్రం సుగుణ, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కతో కలిసి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాజర్షి షాకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు






మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావులు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఐదు గ్యారెంటీలు అమలు చేశామని త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. వచ్చేది ఇండియా కూటమి ప్రభుత్వమని అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్ 22: సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 08 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం





పరిశీలించవలసిందిగా సిఐ,ఎసైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని తక్షణమే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

దేవరకద్ర, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట, అడ్డాకుల, మూసాపేట మండలాలకు చెందిన వందమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో అడ్డాకుల ఎంపీపీ నాగార్జున రెడ్డి, కాటవరం ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,.యూత్ అధ్యక్షులు శ్రీరాములు, సింగల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, మూసాపేట్ మండలం పోల్కంపల్లి ఎంపీటీసీ సుకన్య రెడ్డి, అల యువసేన అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, డీసీఎం అసోసియేషన్ అధ్యక్షులు అహ్మద్, కొత్తకోట మండలం నిర్వేన్,



రామంతపూర్ ఎంపిటిసి బుచ్చి రెడ్డి, నిర్వేన్ గ్రామ అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, పాలెం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్యం కొండ, వీరితో పాటు అడ్డాకుల గుడిబండ, కాటవరం, పొన్నకల్, చౌడయ్య పల్లి, మూసాపేట్, నిర్వేన్, పాలెం, రామంతపూర్ గ్రామాల నుండి వంద మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఉన్నారు.

## పోలీస్ తనిఖీల్లో ఏలాంటి రశీదులు లేని రూ.7,65,600 లు సీజ్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 22 : లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో,సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో ఈ రోజు ఏలాంటి రశీదు లేని రూ. 7,65,600 లు పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.గట్టు కేంద్రములో చేపట్టినా వాహనాల తనిఖీల్లో రూ.4 లక్షలు,బల్గేరా చెక్ పోస్టు దగ్గర చేపట్టినా వాహన తనిఖీల్లో 2 లక్షల 90 వేలు,అలాగే ఉండవల్లి పోలీస్ స్టేషన్



పరిధిలోని పుల్లూరు చెక్ పోస్టు దగ్గర చేపట్టినా వాహన తనిఖీలలో ఒక వాహనం లో ఏలాంటి రశీదు లేని రూ.58,100 లు,మరోక వాహనంలో రూ.57,500లను (మొత్తం రూ.7,65,600 లు) గుర్తించి సీజ్ చేసి,జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# కరెంట్ బిల్లులు కట్టకండి...

### చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించండి... దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) ఈ నెల నుంచి ప్రతి ఒక్కరు కరెంట్ బిల్లులు కట్టొద్దని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారంలో



భాగంగా సోమవారం కొత్తకోట, మూసాపేట, అడ్డాకుల మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో అడ్డాకుల మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలవుతున్నాయని, ఎన్నికల కోడ్ కారణంగా కొన్ని పథకాల అమలు ఆగిపోవడం జరిగిందని గుర్తు చేశారు. రేపటి నుండి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీశ్వర్, డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, అడ్డాకుల ఎంపీపీ నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, గుడిబండ ఎంపీటీసీ శకుంతలమ్మ, మాజీ జెడ్పిటిసిలు బాల నరసింహులు, రామన్ గౌడ్, సీనియర్ నాయకులు ఆజం, రాములు, బాలయ్య, యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు, నాయకులు దశరథ రెడ్డి, గోవుల బాలరాజు, రవీందర్ రెడ్డి, భీమన్న యాదవ్, వేగనాథ్, పరుష రాములు, నిరంజన్ గోరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెలాఖరులోపు మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్22: నారాయణపేట జిల్లాలో ఏర్పాటు చేసే మెడికల్ కళాశాల నిర్మాణ పనులను నెలాఖరులోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఆయన నారాయణపేట మండలంలోని





అప్పక్ పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవన%శీ%లో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాల పనులను పరిశీలించారు. నూతన జిల్లా ఆస్పత్రి భవనంలోని రెండో అంతస్తులో పూర్తి కావస్తున్న మెడికల్ కళాశాల తరగతి గదులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ , ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్ల్ లు, అడ్మిన్ బ్లాక్,అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్,ల్యాబ్ లు,లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్, ఫార్మసీ స్టోర్ రూమ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన గదుల ముందు ఆయా డిపార్ట్మెంట్ ల బోర్డులను పెద్ద అక్షరాలతో రాయించి పెట్టాలని సూచించారు. ప్రస్తుతం రాసి ఉంచిన బోర్డులతో పాటు అక్షరాలు కూడా చిన్నగా ఉన్నాయని, పెద్ద అక్షరాలతో పెద్ద బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అంతకు ముందు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గదిలో అధికారులతో మెడికల్ కాలేజీకి అవసరమైన వైద్యుల జాబితాను పరిశీలించారు.మెడికల్ కాలేజీలో విధులు నిర్వహించే వైదుల హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. మొత్తం 19 మంది వైద్యుల ఆధార్ కార్డులతో బయోమెట్రిక్ హాజరు కు అనుసంధానం చేయాలని తెలిపారు. అలాగే ఆసుపత్రి పై అంతస్థులో ఇటీవలే ఏర్పాటు చేసిన కొత్త వార్డును, స్టోర్ రూమ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య విద్య డీ.ఎం.ఈ శివ ప్రసాద్,మహబూబ్ నగర్ మెడికల్ కాలేజి డైరెక్టర్ డాక్టర్ రమేష్, నారాయణ పేట మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ రా%శీ%కిషన్,టీఎస్ ఎంఐడిసి ఈఈ జైపాల్ రెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, ఆర్ఎంవో పావని పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

### ఎంపీ అరవింద్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం..!

### మైలారం బాలు మాదిగ,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి

### గో బ్యాక్ రేవంత్ రెడ్డి గో బ్యాక్..

### మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి..అంటూ నినాదాలు చేసిన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు..

ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్22: ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు మాదిగ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను అణచివేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మాలలకు కొమ్ముకాస్తుందని దానికి నిదర్శనం ప్రస్తుత మూడు ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానాలలో ఒక్కటి కూడా మాదిగల కేటాయించలేదని పేర్కొన్నారు.

మాదిగలు విద్యా ఉద్యోగ సాంఘిక సంక్షేమ రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని మాదిగల భవిష్యత్తు బాగుపడాలంటే ఎస్సీ వర్గీకరణ జరుగుతేనే బాగుపడుతుందని తెలియజేశారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన లో కీలక దశకు వచ్చిందని బిజెపి పార్టీ వర్గీకరణ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తుంద ని దానికి అనుగుణంగా మాదిగలందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై ఆర్మూర్ నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ గడప గడపకు ప్రచారం చేసి అరవింద్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మాదిగ వాడల్లోకి రానీయమని ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ నాయకులు ఎండగాట్టడమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇన్చార్జి శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్ మాదిగ, జిల్లా



కార్యదర్శి నాగం ప్రదీప్ మాదిగ,మాదిగ మహిళా సమైక్య నాయకురాలు గుముటు పద్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సంకేపల్లి విప్లవ మాదిగ సందీప్ మాదిగ , శుద్ధపల్లి మార్కు మాదిగ,మైదా గంగాధర్ మాదిగ, వేల్పుల శాంతి కుమార్, సంకేపల్లి తరుణ్ వివిధ మండలాల, గ్రామాల ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు

## రైతులే మోడీ ప్రభుత్వాన్ని కూల్చివేస్తారు

### కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం

### ఒటమి భయంతోనే మోడీ తప్పుడు ప్రకటనలు

### దేశంలోనే నిజామాబాద్ రైతులు శక్తివంతులు

### ఓటమియో అదృష్టాన్ని తెస్తుంది

### జీవన్‌రెడ్డి గెలిస్తే కేంద్ర మంత్రి అవుతారు

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి) రైతులే మోడీ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తారని, అందుకు హర్యానా పంజాబ్ రైతుల ఉద్యమం మంచి ఉదహరణ అని, అందుకే ప్రధాని మోడీ మతవిద్వేశాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్‌లోని జరిగిన జనజాతర సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోడీ రాజస్తాన్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల అస్తులను ముస్లీంలకు పంచుతుందని అన్నారని గుర్తు చేసారు. అవిభాజ్య అస్తులు పంచుకోవాలంటేనే సవాలక్ష సమస్యలు ఉన్నాయని, అలాంటి కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం మతాల మధ్య విదేష్వాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నరని అన్నారు. రాముడు అందరికి దేవుడు అని, నేను కూడా అన్ని దేవుళ్లని పూజిస్తానని, గుడిలో దేవుడు ఉండాలని, భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. దేశంలో హర్యానా, పంజాబ్ రైతులు శక్తి వంతమైన రైతులని వారు మోడి ప్రభుత్వం తెచ్చిన నల్లా చట్టాలు రద్దు చేసే వరకు ఉ ద్యమించారని నిజామాబాద్ రైతులు వారికేమి తీసిపోరని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో వంద రోజుల్లో చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తానని, పసుపు బోర్డు ఏర్పాటు చేపిస్తానని



హామీ ఇచ్చి ఎంపీ అయిన కవితను అవేవి సాధించకపోవడంతో ఓడించిన ఘనత పసుపు రైతులదన్నారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అరవింద్ తాను గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటికి పసుపు బోర్డు తెలేదని ప్రధాని మోడి హామీ ఇచ్చిన జీవోల మాత్రం పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో స్పష్టం చేయలేదన్నారు. నిజామాబాద్ రైతులతో పెట్టుకుంటే ఎవరికైనా రాజకీయ సమాధి అని అన్నారు. పసుపు బోర్డు తేకుండా స్పెస్ ఎక్స్ టెన్షన్ సెంటర్ ను పసుపు బోర్డుగా చెబుతున్న నిజామాబాద్ బీజేపీ అభ్యర్థి అరవింద్ కు రైతులు ఏ విధంగా బుద్ధి చెబుతారో తాను చెప్పనక్కర్లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను చేరిన తర్వాత ఆర్మూర్ లో పసుపు బోర్డు కోసం జరిగిన ఆందోళన లో పాల్గొన్నందుకే కాంగ్రెస్ అధిష్టానం తనను గుర్తించిందని అన్నారు. నిజామాబాద్ ప్రజల, రైతుల ఆశీస్సులతోనే తాను పీసీసీ అధ్యక్షుడిగా, తర్వాత ముఖ్యమంత్రి అయ్యానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన మాట ప్రకారమే నిజామాబాద్ జిల్లాలోని ఆసియాలోనే అతి పెద్దదయిన బోదన్ చక్కర కర్మాగారాన్ని తెరిపిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి సభా సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. అందులో సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబులతో పాటు ప్రభుత్వ అధికార యంత్రాంగం ఉందని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సెప్టెంబర్ 17లోపు చక్కెర కర్మాగారాన్ని తెరిస్తామన్నారు. రైతుల సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ పథకంను అమలు చేయాల్సి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా చేయలేకపోయామని దానిని ఆగస్టు 15లోపు పూర్తి చేస్తామన్నారు. ఒక్కోసారి ఓటములే గెలుపునకు నాంది అవుతాయని అందుకు తానే ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. 2018 జూన్ లో కేసీఆర్ ప్రభుత్వం తనను తీవ్ర నిర్బంధం మధ్య అరెస్టు చేసి జైలుకు పంపితే న్యాయస్థానం ద్వారా పోరాడి బయటకు వచ్చిన తర్వాతనే పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రి కాగలిగానని చెప్పుకొచ్చారు. తనను కేసీఆర్ కోడంగల్ లో ఎమ్మెల్యేగా ఓటమి పాలు చేస్తే 36 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజ్ గిరి ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు కారణంగా ఎంపీ అయ్యానని తర్వాత ఏం జరిగిందో మీకు తెలుసని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేశారని సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు పదవి త్యాగాలు చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి పూర్తి మద్దతు ఉంటుందని చెప్పుకొచ్చారు. రైతు నాయకుడే జీవన్ రెడ్డి కాబట్టి తాను అసెంబ్లీలో ఓటమి తర్వాత రైతుల కోసమే పార్లమెంట్ కు పోటీ చేస్తున్నారని అన్నారు. జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్ర వ్యవసాయ మంత్రిగా చేసే బాధ్యత తనదని, కేంద్రంలో ఇండియా ప్రభుత్వం ఏర్పడబోతుందని జోస్యం చెప్పారు. కేంద్రమంత్రిగా జీవన్ రెడ్డి పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు చక్కర కర్మాగారాన్ని తెరిపించే బాధ్యత తీసుకుంటారని అన్నారు. జీవన్ రెడ్డికి వేసే ప్రతి ఓటు అభిమానంతో తనకు వేసినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎందరో ఉద్దండులు ఉన్నారని వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అదే మాదిరిగా కాంగ్రెస్ ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపిస్తే నిజామాబాద్ రైతాంగ సంక్షేమం బాధ్యతలు తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## శ్రామిక రాజ్య సాధనకై పార్టీ ఆవిర్భావదిన స్ఫూర్తితో పోరాడుదాం!

### స్ఫూర్తితో పోరాడుదామని సిపిఐఎంఎల్ న్ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు

ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) ఏప్రిల్22: శ్రామిక రాజ్య సాధనకై పార్టీ ఆవిర్భావ దిన స్ఫూర్తితో పోరాడుదామని సిపిఐఎంఎల్ న్ డెమోక్రసీ నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు కార్యకర్తలకు సమాచారం పిలుపునిచ్చారు. పార్టీ 55వ ఆవిర్భావ దినోత్సవం, లెనిన్ 154 వ జయంతిని పునస్కరించుకొని న్యూ డెమోక్రసీ ఆఫీస్ వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం దాసు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం, శ్రమ దోపిడీ తీవ్రమైందని, కష్టజీవులను ఐక్యంగా కదిలించడంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీలు వెనుకబడడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భాగ్యవంతమైన దేశాన్ని అప్పుల కొంపగా, ఆకలి, అసమానతలకు నిలయంగా పాలకవర్గ పార్టీలు మార్చాయని ఆయన అన్నారు. ప్రపంచ ఆకలి సూచీలో మన దేశం 111 స్థానంలో ఉందని, పోషకాహార లోపంతో కోటి 70 లక్షల మంది మరణించడమే కాకుండా, 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో లక్ష 500 మంది ఆత్మహత్యలతో ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. వ్యవసాయం పారిశ్రామిక రంగం ప్రమాదంలో నెట్టబడుతుందని, కార్పొరేట్ అధిపతులకు 25 లక్షల రుణమాఫీ చేసి, మోడీ ఏటా రెండు కోట్ల కొలువుల హామీను విస్మరించి, 23 కోట్ల మంది కటిక పేదరికంలో ఉండేటట్లు వివరించాడని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. దేశ సంపద ధనవంతులైన ఒక్క శాతం మంది ఆధీనంలో 40 పాయింటు ఒక శాతం కేంద్రీకృతం కాగా దేశ జనాభాలో 50 శాతం ప్రజల చేతుల్లో మూడు శాతం సంపద ఉండడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల బహిరంగ వేలం, చిన్న మధ్య తరగతి పరిశ్రమలు ఆరు లక్షలు మూతపడ్డాయని, ఎన్నికల వాగ్దానాలు బిజెపి గాలికి వదిలి, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం చేస్తుందని ఆయన అన్నారు. దేశంలో మెజార్టీ హిందువులు మోడీ ప్రజా వ్యతిరేక విధానాలతో బజారు పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘర్షణ లేకుండా చరిత్రలో మార్పు లేదని, పీడిత ప్రజలను కూడగట్టి, శ్రామిక రాజ్య సాధనకై ఐక్య పోరాటాలను నిర్మిద్దామని దాసు పిలుపును ఇచ్చారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి బి సూర్య శివాజీ, పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు ఎండి కాజా



మొయినుద్దీన్, రవి, ప్రిన్స్, లక్ష్మక్క,ధనలక్ష్మి, చరణ్, పాషా బాయ్, లోకేష్, నిశాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు

**టేకుమట్ల ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశ జ్యోతి గ్రామ మహిళా సంఘ సభ్యులతో మాట్లాడుతూ వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తగిన సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికంగా వేడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న సందర్భంగా మండలంలోని ఉపాధి కూలీలు,వ్యవసాయ కూలీలు, కార్మికులు, ప్రజలు తమ పనులను ఉదయం 11 గంటల లోపు పూర్తి చేసుకోవాలని సాయంత్రం నాలుగు గంటల తర్వాత మళ్లీ అవసరం మేరకు పనులను చేసుకోవాలని ఎండలో తిరగకూడదని ఎండ తీవ్రత ఉన్నప్పుడు తలకు గొడుగు టోపీ తప్పనిసరిగా వాడాలని వదులైన కాటన్ దుస్తులు ధరించాలి ఓరల్ హైడ్రేషన్ ద్రావణం లేదా మజ్జిగ తాగాలని వడదెబ్బ సోకిన వారికి తలనొప్పి, తల తిరగడం ,తీవ్రమైన జ్వరం, మూత్ర విసర్జన తక్కువగా ఉంటాయని వడదెబ్బకు గురి అయిన వారిని చల్లని ప్రదేశానికి చేర్చి వారిని చల్లటి వీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం అంతా తుడువాలని ఫ్యాన్ లేదా చల్లటి ప్రదేశాల్లో ఉంచాలని వడదెబ్బకు గురి అయిన వారి ఆరోగ్య పరిస్థితుల్లో ఆశించిన మార్పు లేనిచో దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మధురిమ హెచ్ ఈ ఓ జమలుద్దీన్ ,హెల్త్ అసిస్టెంట్ కె.వి.కృష్ణారెడ్డి, సతీష్, ఏ ఎన్ ఎం కె.సంగీత, రాజ్యలక్ష్మి, వెలిశాల ఆదర్శ గ్రామైక్య సంఘం సభ్యులు వివోఏ సుమతి,ఆశ వర్కర్ కోమల,ఫార్మసిస్ట్ జే. రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ బుచ్చి బాబు,డిఈవో బొజ్జపల్లి రమేష్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు దైవం సమానులు

### డీ.హెచ్.పీ కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):** భారతీయ సంప్రదా యంలో వారికి విశిష్ట స్థానం ఉందని ప్రతి ఒక్కరూ జన్మనిచ్చిన అమ్మా నాన్నలను ప్రేమతో ఆదరించాలని దళిత హిందూ పరిషత్ కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో డీ. హెచ్.పీ ఆధ్వర్యాన మాతృ వందనం, వన సమా రాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిగ్నల్ కాలనీకి చెందిన కడారి సరోజిని రాణిని కొడుకు కోడలు శ్రీనివాస్, సంధ్యారాణిలు తల్లి పాదాలుకడిగి పూలు పోసి నమస్కరించారు. జీవితాంతం ప్రేమగా చూసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఇటీవలి కాలంలో కొందరు తల్లిదండ్రుల పట్ల కర్కశంగా ప్రవర్తిస్తూ హింసిస్తున్న సంఘ టనలు దృష్ట్యా దళిత హిందూ పరిషత్, సనాతన మహిళా శక్తి మాతృ వందనం కార్యక్ర మాలు పెద్ద ఎత్తున చేపట్టి వృద్ధ తల్లి దండ్రులపట్ల మన బాధ్యతను ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ. హెచ్.పీ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి ప్రధాన కార్య దర్శి లింగంపెల్లి సుగుణ, సనాతన మహిళా శక్తి అధ్యక్షురాలు కుక్కేముడి సాయిలమ్మ, గంగుల శ్రీనివాస్, లింగం పెల్లి దుర్గయ్య, ఇసంపెల్లి మల్లయ్య, నరుకుడు యాకయ్య, క్రిష్ణ వేణి, మైదం కొమురయ్య, చినపాకశ్రీనివాస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యం ఎంచుకోవాలి

### జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి :** విద్యార్థులు లక్ష్యం నిర్ణయించుకొని ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత స్థానాలను చేరుకొని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలను పెంపొందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ భద్రయ్య అన్నారు.సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎస్ఏ -2 పరీక్షలను పరిశీలించినారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను మంచి అవకాశంగా భావించి సెలవులను వృధా చేయకుండా తర్వాత తరగతి టెక్స్ట్ బుక్స్ ను ఉపయోగించుకొని చదవాలని. రాత ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులు లక్ష్యం నిర్ణయించుకుని దానిని చేరడానికి ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా పరీక్షలు పూర్తి అవుతున్నందున జవాబు పత్రములను మూల్యాంకనము చేసి ఐ ఎస్ ఎం ఎస్ పోర్టల్ నందు మార్కులను నమోదు చేయాలని అటు పిదప విద్యార్థుల ప్రగతి పత్రంలను ప్రింట్ తీసి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు 23/04/2024న అందజేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎస్ ఎ-2 పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి ఏర్పాట్ల విషయంలో ప్రధానోపాధ్యాయులు విజయ పాల్ రెడ్డి తగు శ్రద్ధ తీసుకున్నందుకు అభినందనలు వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ మొగుళ్ళపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎస్సై




**దేవరుప్పుల ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):**మండలం మనుపహాడ్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ ను దేవరుప్పుల ఎస్సై చెన్నకేశవులు సోమవారం పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఎలెక్షన్ నియమ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ మారకద్రవ్యాలతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవుళ్లంటే మీకు అంత చులకనా..

- మేనిఫెస్టో పవిత్ర గ్రంథమని మాట ఇచ్చి రైతులను మోసం చేస్తారా
- రైతులు, ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెబుతారు
- తడిసిన వడ్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం కొనాల్సిందే
- కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** మేనిఫెస్టో అంటే మాకు ఖురాన్, భగవద్గీత, బైబుల్ అని దానిని తూచా తప్పకుండా పాటిస్తాం అని పగల్ బాలు పలికిన కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను మరిచి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, ఖురాన్ మాదిరిగా తమకు పవిత్ర గ్రంథమని, అందులో పొందుపర్చిన 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని చెప్పిన కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక మాట తప్పారు ఇప్పుడు మళ్లీ ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి మీద ప్రమాణం చేస్తున్నరు.ఎన్నికల్లో లబ్ది పొందేందుకు దేవుళ్లను, భగవద్గీత, బైబిల్, ఖురాన్ లను వాడుకుంటారా.. ఎన్నికలైపోంగనే వాటిని గాలికొదిలేస్తారా.. దేవుళ్లంటే మీకు అంత చులకనా అని ప్రశ్నించారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కనీస మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తాము వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. వడ్లతోపాటు ఇతర పంటలకు బోనస్ ఇవ్వడానికి రూ. 5వేల కోట్ల నిధులు కావాలి. తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లన్నీ కొనాలంటే ప్రభుత్వంపై 700 కోట్ల భారం పడుతుంది. ఈ రెండు హామీల అమలు కోసం రూ.5700 కోట్ల నిధులు అవసరం వాటినే ఖర్చు చేయకుండా రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ అమలు కోసం రూ.30 వేల కోట్లను విడుదల చేస్తామంటే నమ్మేదెవరు అన్నారు. తక్కువ బడ్జెట్ లో ఇచ్చిన హామీలనే అమలే చేయని కాంగ్రెస్ పార్టీ ఆగస్టు 15లోపు 30 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని దేవుడి మీద ప్రమాణం చేస్తే నమ్మేదెవరు అన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీకి దేవుడి మీద, బైబిల్, భగవద్గీత, ఖురాన్ మీద విశ్వాసం ఉందా ఉంటే ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వడ్లకు బోనస్ ఇవ్వాలి.

తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయాలి. అట్లాగే తడిసిన వడ్లను పూర్తిగా కనీస మద్దతు చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి అన్నారు.కాంగ్రెస్ హయాంతో పోలిస్తే నరేంద్ర మోదీ ప్రభుత్వం కనీస మద్దతు ధరను రెట్టింపు చేశారు. ఎరువుల సబ్సిడీ పేరుతో ఎకరాకు రూ.20 వేల దాకా రైతులపై భారం తగ్గిస్తున్నారు. పొర పాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సబ్సిడీలన్నీ ఎత్తేసే ప్రమాదం ఉంది. కనీస మద్దతు ధర చెల్లించే పరిస్థితి కూడా ఉండదు. తద్వారా రైతులపై విపరీతమైన భారం పడే ప్రమాదం ఉంది. కాబట్టి రైతాంగం వాస్తవాలు ఆలోచించి ఓటేయాలని కోరుతున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిరంజీవి, రాష్ట కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్ర వర్తి , గుజ్జ సత్యనారాయణ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలతో జై జై హనుమాన్ ఆలయ ప్రాంగణం

**రఘునాథపల్లి, ఏప్రిల్ 22( ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం హనుమాన్ దీక్ష భక్తులు ఇరుముడి కట్టుకున్న సందర్భంగా ఆలయంలో జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయ అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో హనుమాన్ దీక్ష భక్తులకు ఇరుముడి కట్టారు.ఆలయంలో భక్తులు ప్రజలు హనుమాన్ జయంతి కి ముందు రోజు జై హనుమాన్ జై జై హనుమాన్ నినాదంతో రఘునాథపల్లి నుండి కొండగట్టు పుణ్యక్షేత్రానికి వెళ్లారు స్వామి వారి కృప ఉంటుందని పూజారి తెలి పారు. ఈ కార్యక్రమంలో మాలధారణ వేసుకున్న స్వాములు కందుల అనిల్ కుమార్, కొన్నె సతీష్, కోళ్ల సందీప్, పెర్నె అనిల్,శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా. బచ్చు చిరంజీవి గుప్తా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి



గౌడ్,ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని ఉషా రవి దంపతులు,పద్మశాలి యువజన సంఘం జిల్లా నాయకులు కరీంకొండ ప్రదీప్ కుమార్, కోళ్ల శీను, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ధర్మన్న

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర
- పూర్వవైభవం దిశగా కాంగ్రెస్ అడుగులు
- రాలిపోతున్న గులాబీ రేకులు
- వరుసగా బీఆర్ఎస్ ను వీడుతున్న నేతలు



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి :** లోక్‌సభ ఎన్నికల ముందు భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు షాకల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటున్నారు. మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న తన అనుచరులతో కలిసి సోమవారం బీఆర్ఎస్ ను వీడి సొంతగూటికి వెళ్లారు. భూపాలపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోటే ధర్మన్న చేరికతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకునే దిశగా అడుగులు వేస్తోంది. గట్టి పట్టున్ననేతగా..బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కిరణంగా పేరు గాంచిన..ధర్మన్న చేరికతో..బీఆర్ఎస్ పార్టీకి ఊహిం చని రీతిలో భారీ షాక్ తగిలినట్లయింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ధర్మన్న, సర్పంచ్‌గా విశేష సేవలందిస్తూ..సౌమ్యుడిగా.. పిలిస్తే పలికే ఆపద్బాంధవుడిలా..మండల ప్రజల మన్ననలు పొం దారు. ఆయన చేరిక కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చి నట్లయింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, ఏలేటి శివ రెడ్డి, క్యాతరాజు సాంబమూర్తి తదితరులున్నారు.

## పీడిత ప్రజల విముక్తి కి సిపిఐ (ఎం-ఎల్) చారిత్రక అవసరం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి ):**

మహబూబాబాద్ జిల్లాలో మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి మరియు, సిపిఐ (ఎం-ఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంపై సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న ఎర్రజెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ,1969, ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్,నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్,తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లిల నాయకత్వంలో సీపీఐ ఎం-ఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు. పిడుతుల పక్షాన నిలబడి,దొరలు,పటేల్,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినద ని అన్నారు. జీత గాళ్ల సమ్మె,కూలి రేట్ల పెంపు,సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిందని,పోడును గొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు,ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజలకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు, దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎం-ఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు.

దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడా లని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహాపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టిన రోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో




శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమాన లకు గురవు తుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలి లో 107వ పర్యావరణంలో 108వ పత్రిక స్వేచ్ఛ లో 150 స్థానంలో ఉన్నదని యు ఎన్ డి పి వెల్లడించిందని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిం దని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమ సమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హాలావత్ లింగన్న సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న డివిజన్ నాయకులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య కుక్కమూడి యాకయ్య ఎండి జబ్బార్ ఎండి కవిత అలీ ఏకాంబరం వేణు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎరబాటి మాతాజీ



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం గణేష్ పల్లి గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా ఎరబాటి మాతాజీని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు సురేష్ గౌడ్ నగునూరి రజనీకాంత్ గౌడ్ గణేష్ పల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామికి కలర్ దాత ప్రభాకర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ పట్టణంలోని శనిగాపురం గ్రామంలో శ్రీ అభయ అంజనేయ స్వామి విగ్రహానికి కలర్ వేయు దాత వజ్జల ప్రభాకర్ శశికళ దంపతులు వారు మాట్లాడుతూ మాకు ఒక పని కావాలని ఆంజనేయ స్వామిని భక్తితో మొక్కుకున్నాము ఆ పని స్వామి ఆశీస్సులతో జరిగినది. స్వామికి కలరు వేయించడం జరుగుతున్నది శనిగాపురం రామ మందిర ఆలయ కమిటీ వారు నాకు ఎంతో సహకరించారు అందువలనే ఈ పనిని ఆంజనేయ స్వామి భక్తితో పూర్తి చేయుచున్నాను ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామ్ శెట్టి వీరేందర్ ప్రధాన కార్యదర్శి పద్మం ఉపేంద్రమ్మ కోశాధికారి చిట్టీమల్ల శ్రీను ఉపాధ్యక్షులు పద్మ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెరుగు సురేష్ గౌడ్



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 22ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దకొమటీపల్లి గ్రామానికి చెందిన మెరుగు సురేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ ఉత్తర్వులను జారీ చేయగా, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా సురేష్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులున్నారు.

## విద్యుత్ సిబ్బందికి శిక్షణా తరగతులు

**సంగెం, ఏప్రిల్ 22,(ప్రజా జ్యోతి):** ఈరోజు కాపుల కనపర్తి, పర్వతగిరి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందికి ఏ.ఆనందం డి ఈ టెక్నికలు వరంగల్ ఆధ్వర్యంలో సంగెం పి.హెచ్.సి ట్రైనింగ్ సెంటర్లో నైపుణ్య శిక్షణా తరగతులు ప్రారంభించిన మధుసూదన్ ఎస్. ఇ ఆపరేషన్ వరంగల్ ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బందికి నిరంతర విద్యుత్ సరఫరా సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, ట్రాన్స్ఫార్మర్ యొక్క మెయింటెనెన్స్ , లైన్స్ మెయింటినెన్స్ వి ద్యుత్ బిల్డింగ్ గురించి వివరించడం జరిగింది. నాణ్యమైన విద్యుత్తును విద్యుత్ వినియోగదారులకు అందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పంటలు ఎక్కడ ఎండిపోకుండా చూడాలని ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన వెంటనే మార్చవలెనని పై విషయాలపైన అవగాహన కల్పించడానికి రెండు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభించడం జరిగింది. విద్యుత్తు సిబ్బంది నైపుణ్యాలు నేర్చుకుని ప్రజలకు మెరుగైన సేవ చేసుకుంటూ విద్యుత్ లైన్ల పై పని చేయున్నప్పుడు ప్రమాదాలు కాకుండా తమను తాను రక్షించుకుంటూ మెరుగైన సేవలందించలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. బిక్షపతి డివిజనల్ ఇం జనీర్ వరంగల్ రూరల్ నరసింహారావు




అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కాపుల కనపర్తి చంద్ర మౌళి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పర్వతగిరి శ్రీనివాస రెడ్డి అసిస్టెంట్ ఎకౌంట్స్ ఆఫీసర్ వర్ధన్నపేట సంగెం ఏఈ మధుసూదన్, కాపుల కనపర్తి ఏఈ తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి, రవి ఏఈ క్రాంతి, తానుజావుద్దీన్, విక్రమ్, సురేష్ సబ్ ఇంజనీర్స్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలేరులో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆవిర్భావ వేడుకలు.

## పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న మామిడాల బిక్షపతి.

ఆలేరు, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): సమ సమాజ స్థాపనే లక్ష్యంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆవిర్భవించిందని, పీడిత ప్రజల విముక్తి కోసం కృషి చేస్తామని జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయం లో కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి, సిపిఐ ఎంఎల్ ఆవిర్భావం పురస్కరించుకొని కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేసి లెనిన్ చిత్రపటాన్ని ఎదుట మౌనం పాటించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు, సోషలిస్టు యోధుడు కామ్రేడ్ లెనిన్ ప్రపంచ పీట ప్రజలకు మార్గదర్శిగా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అని కొనియాడారు. సమాన పనికి సమాన వేతనం దక్కాలని, శ్రమకు తగ్గ వేతనం అందాలని శ్రామికుల పక్షాన పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. నేడు ఎర్ర జెండా పేరుతో కొనసాగుతున్న సిపిఐ, సిపిఎం రివిజన్ లిస్ట్ పార్టీలు పాలకవర్గాలతో సీట్ల కోసం వెంపర్లాడుతున్నాయని విమర్శించారు. వీరి విధానాలను తిప్పికొద్దు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి పార్లమెంటును బాతకాని క్లబ్ గా విమర్శిస్తూ పార్లమెంటు ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కావాలని నమ్మి రాజీనామా చేసి సాయుధ పోరాట పంథాకు ఊతమిచ్చాడని గుర్తు చేశారు. నేడు జరగబోతున్న పార్లమెంటు ఎన్నికలు పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేయడానికి అధికారం పంచుకోవడానికి కుట్రలు పన్నుతూ ధన ప్రవాహంతో ఎన్నికలకు వస్తున్నారని విమర్శించారు. మోడీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలలో పాలకవర్గాల అభ్యర్థులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, నాయకులు కళ్లెపు అడవయ్య, నేరేడు స్వామి, మామిడాల సోమయ్య, మామిడాల బాల మల్లేష్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పంజాల మురళి, ఇక్కిరి సిద్ధులు, జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్ తదితరులున్నారు.



# నేడు కొండమల్లేపల్లి లో వీర హనుమాన్ శోభాయాత్ర

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి: నేడు కొండ మల్లేపల్లి పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి శివాజీ యువదళ్ ఆధ్వర్యంలో భారీ శోభ యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.
కొండమల్లేపల్లి లోని దుర్గా నగర్ కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి సాయంత్రం నాలుగు గంటలకు శోభయాత్ర ప్రారంభమై నాలుగు ప్రధాన రహదారుల గుండా తిరిగి పాత ఊరు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర శోభ యాత్ర ముగుస్తుందని...
హనుమాన్ భక్తులు, హిందు సోదరులు అందరూ పాల్గొని ఈ శోభాయాత్రని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# అంగరంగ వైభవంగా లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం...

కోదాడ టౌన్ ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి) కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో గంగా పార్వతీ సమేత లింగమంతుల స్వామి ప్రాణప్రతిష్ట కార్యక్రమం సోమవారం వేద పండితుల మంత్రోచరణ మధ్య, అశేష భక్త జనవాహిని సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. షడ్విధ ఈతిబాధ నివారణర్థం సకల జన సంరక్షణర్థం విశ్వ మానవ కళ్యాణం కొరకు అంబికా పంచాయతన పూర్వక చండీయాగ మహోత్సవములు గ్రామ పురోహితులు చల్లా గోపయ్య శాస్త్రి కొంకపాక రాధాకృష్ణమూర్తి శిశు బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా సుమారు పదివేల మందికి గంగవరపు లక్ష్మణరావు సతీమణి సుజాత దంపతులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి



మందలపు కృష్ణకుమారి శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ సర్పంచ్ సాదినేని లీలా అప్పారావు, గంగవరపు లక్ష్మణరావు సుజాత, కనగాల నాగేశ్వరరావు రమాదేవి , దేవాలయ కమిటీ చైర్మన్ అమరబోయిన వెంకటేశ్వర్లు, యాదవుల కుల పెద్ద చిర్రా సైదులు, కమిటీ సభ్యులు చెర్ల నరసింహారావు, మెండే సత్యనారాయణ , మెండే శ్రీను, నరసాని వీరయ్య నరసాని గురు ప్రసాద్, అమరబోయిన రాముడు, భక్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శుభాకాంక్షలు : ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల ప్రజలకు మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి హనుమాన్ జయంతి



సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. బలం, ధైర్యం, సంయమనానికి ప్రతీక అయిన హనుమంతుని జయంతి సందర్భంగా మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పవన్‌పుత్ర దయతో ప్రతి ఒక్కరి జీవితాలు తెలివితేటలు, విజ్ఞానంతో నిండి ఉండాలి అని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎల్ఐసి చెక్కు అందజేత

## నర్సింలు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎం శ్రీనివాస్.

ఆలేరు, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన ఉప్పు నర్సింహులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య ఉప్పు బాధ్యత ఎల్ఐసి భువనగిరి బ్రాంచ్ అసిస్టెంట్



మేనేజర్ నాగేశ్వరావు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కూడు, గూడుతో బాటు జీవిత బీమా ముఖ్యమన్నారు. జీవిత బీమా తో ఆ కుటుంబానికి ధీమా ఏర్పడుతుందని ఆపత్కాలంలో ఎల్ఐసి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా నిలబడుతుందని అన్నారు. జీవిత బీమా గురించి అవగాహన కల్పించాలని గ్రామ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డెవలప్మెంట్ అధికారి ఎం శ్రీనివాస్, ఏజెంట్ ఎలగందుల యాకూబ్ స్వామి, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు బండ పర్వతాలు, రచ్చ రామ్ నరసయ్య, ఉప్పు నరేందర్ తదితరులు ఉన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం...

కోదాడ టౌన్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో శ్రీ గంగా పార్వతి సమేత లింగమంతుల స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సుమారు పదివేల మందికి



గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, సతీమణి సుజాత దంపతులు ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రుచికరమైన ఆహారాన్ని అందించిన ఇరువురు దంపతులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా లక్ష్మణరావు ఇండస్ట్రియల్ , ట్రాన్స్పోర్ట్స్,గ్రామ పెద్దల తరపున నుండి 10 లక్షల రూపాయలు, నగదు అందించి దేవాలయ అభివృద్ధికి సహకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ... గ్రామంలో లింగమంతుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం చేసి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, గ్రామ పెద్దలకు యువతకు మహిళలకు పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ కు షాక్ : ఎమ్మెల్యే సమక్షంలో చేరిన మద్దిరాల ఎంపీపీ

తుంగతుర్తి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) తుంగతుర్తి నియోజకవర్గంలోని అని మద్దిరాల బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మద్దిరాల బీఆర్ఎస్ నాయకురాలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) గుడ్ల ఉపేంద్ర వెంకన్న సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సమక్షంలో మద్దిరాల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ%ౌ%రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు, నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాలకు



ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. తనతో పాటు మరి కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు.

# జాతర సందర్భంగా మజ్జిగ, మంచి నీరు పంపిణీ

కోదాడ టౌన్ ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి) కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో సోమవారం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ లింగమంతుల స్వామి వారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తి తీర్చడం కోసం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనగాల నాగేశ్వరరావు 35 వేల రూపాయల ఖర్చుతో మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటిని అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు చేసిన సేవా కార్యక్రమాన్ని దేవాలయం వద్దకు వచ్చిన భక్తులు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లెల రోశయ్య ,వెన్నె బోయిన శ్రీనివాసరావు, చిత్తలూరి శ్రీకాంత్ ,నారసాని



శివ, నారసాని విజయ్ ,గోపి దేశి శివ, నారసాని హరీష్, మెండే నాగరాజు, మెండే వీరయ్య ,పర్సా నారాయణ ,చందర్లపాటీ ఉపేందర్, మల్లెల సీతారామయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# మందనపల్లి, సాయి గూడెంలో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఎగర వేస్తున్న పద్మా సుదర్శన్.

ఆలేరు, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): ప్రథమ సోషలిస్టు స్థాపకులు, మార్క్సిస్టు మహబూపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి పురస్కరించుకుని సోమవారం ఆలేరు మండలం మందనపల్లి, సాయి గూడెం గ్రామాలలో సిపిఐ ఎంఎల్



ఆవిర్భావ 55వ దినోత్సవం వేడుకలను ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ లెనిన్ ప్రపంచ పీడిత ప్రజలకు, కార్మిక వర్గానికి ఆశాజ్యోతి గా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మందనపల్లి, సాయి గూడెం గ్రామ కమిటీ కార్యదర్శులు తమ్ముడి అంజయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ జిల్లా డివిజన్ నాయకులు రాచకొండ సీత, తమ్మడి మాధవి, కె మార్కండేయ, కే శ్రీకాంత్ రెడ్డి, కడకంచి అంజయ్య, బీరయ్య, తమ్మడి రమేష్, కే రమేష్, దార యాదగిరి, సుంచు రాములు, కుల్ల స్వామి, నర్మేట వెంకటేష్, నోముల సురేష్, బైరి చంద్రం, తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి అనిల్

భువనగిరి,ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణం లో అర్బన్ కాలనీ 15వ వార్డ్ లో నిరుపేద కుటుంబానికి,చెందిన చేనేత కార్మికుడు కొత్తబత్తిని లక్ష్మణ్ అమ్మ, కీ"శే"కొత్తబత్తిని నరసమ్మ,అనారోగ్యం తో చనిపోగా వారి కుటుంబానికి పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్, 5000/- రూపాయలు, ఆర్థిక సాయం చేయడం జరిగింది.భవిష్యత్ లో వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటాని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నపుర్ణ యోగి వస్తువుల, అభినేయ చింట్టు సత్య నారాయణ,బాలు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కారు దిగి హస్తం గూటికి చేరుతున్న నేతలు

- తుంగతుర్తి లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్
- మండలంలోని ప్రథమ శ్రేణి నాయకులు కారుకు బై బై చెప్పున్న వైనం
- కుల, మతాల మధ్య చిచ్చు పెడుతున్న మోడీ

తుంగతుర్తి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో తుంగతుర్తి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు శర వేగంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తర్వాత బీఆర్ఎస్ లో నేతలు ఉ ఒడలేకపోతున్నారు. ముఖ్య మండలంలో ప్రథమ శ్రేణి నేతలంతా కారు దిగుతుండడంతో గులాబీ అగ్ర నేతలు కలవరపాటుకు గురవుతున్నారు. ఇప్పటికే తుంగతుర్తి మండల నాయకులు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాషాయ దళంలో చేరగా, మండల పరిధిలోని గానుబండ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి తో పాటు 40 కుటుంబాలు సోమవారం డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామంలో కొత్త పాత నాయకులను కలుపుకొని పార్టీ పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల



తర్వాత నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నామరూపం లేకుండా పోతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు.పేదలకు, హరిజన, గిరిజనులకు ఇండ్లు కట్టించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు.ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి వచ్చే పంటలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తాం అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.మోడీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఎద్దేవ చేశారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని దేశ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, రుద్ర రామచంద్ర ఓరుగంటి సత్యనారాయణ, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సత్తమ్మ,గానుగుబండ గ్రామ శాఖ అధ్యక్షులు బోర జలంధర్, పంజాల వెంకన్న,లింగయ్య, మధుసూదన్, తీగల శ్రీను, వెంకన్న, పెండెం రామ్మూర్తి, గుండ గాని మహేందర్,దాసరి శ్రీను, కొండరాజు, పోలేపాక అంజయ్యతో పాటు మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన కంది గడ్డ మాజీ సర్పంచ భర్త

ఆలేరు, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): ఆలేరు మండలం కంది గడ్డ తండా గ్రామ మాజీ సర్పంచ్ కేతావత్ సుజాత భర్త కేతావత్ వీరయ్య బిజెపి పార్టీలో చేరారు. సోమవారం భువనగిరి బిజెపి పార్టీ కార్యాలయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ వేరే కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులే బిజెపిలో తనతో పాటుగా మరో 50 మంది యువకులు బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారికృష్ణ, శక్తి కేంద్రం ఇన్చార్జి వడ్డేపల్లి కిషన్ తదితరులున్నారు.



# ఘనంగా సీపీఐఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

– మార్క్సిస్టు మహోపాధ్యాయులు
కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం
– సీపీఐ(ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం
– ఎర్రజెండాను ఎగరావేసి ఉత్సవాలు నిర్వహించిన సీపీఐఎంఎల్ మాస్ లైన్




**సిరికొండ, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐ(ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవంను సిరికొండ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వాంచారు. కామ్రేడ్ లెనిన్ జయంతి,సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో గల ఎర్రజెండా గద్దె వద్ద ఎర్రజెండాను సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ ఎగరవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ మాట్లాడుతు.....మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం అని, బలమైన ప్రజాతంత్ర పోరాటాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించబడాలని, ఒక మనిషిని మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని ఇందుకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జన్మదినం, సీపీఐ(ఎం ఎల్ )పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి, అవమానలకు గురవుతుందని ఆయన అన్నారు. భూర్జువ పరిపాలనలో పేదలు మరింత పేదరికంలో మగ్గుతున్నారన్నారు. ప్రపంచంలో సామ్రాజ్యవాదం యుద్ధాలను కోరుకుంటుందిని, మానవాళి వినాశనాన్ని కోరుకుంటుందని అన్నారు. పెట్టుబడి విస్తరణలో భాగంగానే అమెరికా లాంటి అగ్రరాజ్యాలు చిన్న దేశాల మధ్యలో యుద్ధాన్ని రుద్దుతున్నాయి అన్నారు. సామ్రాజ్యవాదంకు వ్యతిరేకంగా పోరాడాలి అని అన్నారు. కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు ఈ. రమేష్ అధ్యక్షత వహించగా ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, ఎం. లింబాద్రి, బి. కిషోర్, ఎం. నారగౌడ్, మండల నాయకులు బి. సర్పంచ్, సాయిలు, జె. బాల్ రెడ్డి, జె. ఎర్రన్న, ఎం. పండరి, ఎం. అనీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ఉపాధి హామీ పనిని కాపాడుకుందాం

– ప్రతికూలికి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలి
– ప్రతిఒక కూలికి 250రోజుల పనికల్పించాలి
– ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్



**సిరికొండ, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)** కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్)కు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించారు.అనంతరంఆయన మాట్లాడుతూ.... ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక, కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం ద్వారా కార్మికులకు సమస్యలు మొదలైనవని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలి. వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలి. పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలి. వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలి, రద్దు చేసిన ఆల్వేస్ లోను వెంటనే చెల్లించాలి. ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి,ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలి.పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు, మంచినీళ్లు,టెంటు సౌకర్యం,వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి,గడ్డ పలుగులు,పారలు, బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలి.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీ వాళ్ళ అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి. ఈఎస్ఐ,పిఆర్సిని అమలు చేయాలని గోకినపల్లి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్)నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఈ.రమేష్ అధ్యక్షత వహించాగా (ఏఐపీకేఎంఎస్) జిల్లా నాయకులు బి. కిషోర్, సిపిఐ(ఎం ఎల్.) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, మండల కమిటీ సభ్యులు బి. సర్పంచ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగరీత్యా పదవి విరమణ పొందడం సహజమే



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 22 :** ఉపాధ్యాయుడుగా వృత్తి పొంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను తీర్చిన ఘనత ఉపాధ్యాయునికే దక్కుతుందని, ఉద్యోగరీత్యా పదవి విరమణ పొందటం సహజమేనని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని తాడిబిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాషా పండితులైనటువంటి రాజేందర్ సింగ్ పదవి విరమణ వీడుకోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. భాషా పండితుడిగా రెంజల్ మండలంలో సుమారు 24 సంవత్సరాల నుండి విద్యార్థులకు విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేర్చిన ఉపాధ్యాయుడు రాజేందర్ సింగ్ అని కొనియాడారు. ఆయన సతీమణితో కలిపి పూలమాల, శాలలతో సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్, పి ఆర్ టి యు మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లెనిన్ జయంతి వేడుకలు



**సిరికొండ, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** మండలంలోని రామడుగు గ్రామంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు బి.గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన లెనిన్ 154వ జయంతి, సి.పి.ఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హజరైన సి.పి.ఐ.(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బి.భాస్కర్ మాట్లాడుతూ.... 1870వ సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన లెనిన్ మహాశయుడు జన్మించారు. మార్క్స్, ఎంగెల్స్ రచనలు అనాటి రష్యాలో బాగా ప్రచారమయ్యాయి. లెనిన్ పై కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్ రచనల ప్రభావం పడింది. లెనిన్ రంగమెక్కి నాటికి పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా అభివృద్ధి చెందుతున్న కాలం,విప్లవం చేయాలంటే మనకు విప్లవ పార్టీ నిర్మాణం వుండాలని అఖిల భారత సమన్వయ కమిటీలోని కొందరు నాయకులు ప్రతిపాదిస్తూ వస్తున్నారు.ఈనేపథ్యంలో 1969 ఏప్రిల్ 22న సమావేశమయిన సమన్వయ కమిటీ పార్టీ నిర్మాణానికి పూనుకోవాలనీ, పార్టీ పేరు సి.పి.ఐ (యం-యల్) గా వుండాలని నిర్ణయించింది. మహ్నొపాధ్యాయులు లెనిన్ జన్మ దినం ఏప్రిల్ 22న సిపిఐ(యం-యల్) ఆవిర్భవించింది. అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్లు రాష్ట్ర కార్యదర్శి బి.సుభద్ర, సి.పి.ఐ.(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బి.పోతరెడ్డి, దుర్గన్న, ఊషన్న,.మారుతీ, సంతోష్, కర్క నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుగా.. గుట్కా దందా..

– పాన్‌షాపుల్లో గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు
– మత్తుకు బానిసవుతున్న యువత



**రుద్రూర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** నిషేధిత గుట్కా వ్యాపారం గుట్టుగా సాగుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుట్కాల నిషేధం అమలు చేస్తున్నప్పటికీ.. కొందరు అక్రమార్కులు మాఫియాను తలపించే విధంగా గుట్కా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. మాఫియా ఎత్తులు వేస్తూ.. నిషేధిక గుట్కాను కిరాణా షాపులకు చేరవేస్తున్నారు. పోలీసులు అక్కడక్కడా దాడులు చేసి పట్టుకున్నప్పటికీ.. వ్యాపారాన్ని అదుపు చేయలేకపోతున్నారు. నగర శివారులే అడ్డాలుగా ఈ వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. కొందరు వ్యాపారులు తమ ఇళ్లనే స్థావరాలుగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారు. ప్రజల అలవాటునే ఆసరాగా చేసుకొని ధరలను నాలుగింతలుగా అధికం చేసి అందినకాడికి దండుకుంటున్నారు. రుద్రూర్ మండల కేంద్రంతో పాటు పాన్ షాపుల్లో, కిరాణా దుకాణాలల్లో యాథేచ్ఛగా గుట్కా విక్రయాలు కొనసాగిస్తున్నారు. వాస్తవానికి ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2013 జనవరి 9వ తేది నుంచి ప్రభుత్వం గుట్కా, పొగాకు ఉత్పత్తుల పై నిషేధం విధించింది. గుట్కాలు విక్రయించడం చట్టరీత్యానేరమని, వీటి వినియోగం ద్వారా గొంతు, క్యాన్సర్ బారిన పడుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. అయితే ఈ నిషేధం ఎక్కడ కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. కానీ ఇవేమీ అధికారులకు కనిపించకపోవడం విచారకరం. ప్రభుత్వం గుట్కా నిషేధాన్ని అమలు చేసే బాధ్యతను మూడు శాఖలకు అప్పగించింది. రెవెన్యూ, పోలీసు, ఆహార తనిఖీ అధికారులు సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకోవాల్సి ఉంది. కానీ రెవెన్యూ, ఆహార తనిఖీ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గుట్కా వ్యాపారులకు కరోనా బాగా కలిసొచ్చింది. కరోనా మాటున వ్యాపారులు లక్షల్లో లాభాలను ఆర్జిస్తున్నారు. వీటి ధరలను మూడు, నాలుగిందలు చేసి విక్రయిస్తున్నారు.

**– మత్తుకు బానిసవుతున్న యువత..**

దేశంలో యువత మత్తుకు బానిస అవుతుంది. మరో 20 సంవత్సరాలలో యువత జీవితాలు ప్రశ్నర్థకంగా మారే అవకాశం లేకపోలేదు. మద్యం అధిక ధరలు కారణంగా మత్తుకు బనీసలు అవుతున్న యువత అడ్డదారిలో పయనిస్తుంది. అందులో బాగంగానే గంజాయి, గుట్కా, గుడంబా, వైపు యువత అకర్షణకు గురవుతుంది. తాత్కాలిక ఆనందం కోసం యువత, మత్తుకు బానిస అవుతుంది. దీంతో వారి జీవితాలు నష్టపోతున్నాయి. అయితే మత్తుపదార్థాల అక్రమవ్యాపారులకు అధికార పార్టీ అండదండలు ఉండడంతో నిషేదించబడిన గుట్కా వ్యాపారం యథేచ్ఛగా నడుస్తోంది. దేశానికి ఎన్నేముకైన యువత పెడదారిన పడుతూ మత్తు మాయలో పడి వారి అముల్యమైన జీవితాలను అర్థంతరంగా ముగించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖ అధికారులు వెంటనే స్పందించి గుట్కా విక్రయాలను నిషేదించాలని పలువురు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

– జిల్లా అదనం కలెక్టర్ చంద్రమోహన్






**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 22.** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని, తూకంలో ఎలాంటి తేడా రాకూడదని జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.సోమవారం కామారెడ్డి మండలం క్యాసంపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి ప్రమాణాలకు లోబడి ఉండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, తరుగు తీయరాదని, తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. మిల్లు యజమానులు కూడా హమాలీలును అధిక సంఖ్యలో పెట్టుకొని లారీలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకొని ట్రక్ షీట్ అకనాలెడ్జ్మెంట్ జారీచేయాలని,తరుగు తీసి రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగంగా సాగుతున్నదని అన్నారు. 350 కొనుగోళ్ల కేంద్రాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 241 కేంద్రాల ద్వారా 11,723 మంది రైతులకు చెందిన 161 కోట్ల 70 లక్షల విలువగల 73,400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 55 కోట్ల 27 లక్షలు వేశామని అన్నారు. ఇదే రోజు గత ఏడాది రబీ సీజనులో కేవలం 13,107 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశామని, దీనితో పోలిస్తే ఈ యాసంగి సీజనులో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు చేశామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటూ రోజువారి సమీక్షిస్తున్నదని అన్నారు. రైతులు నష్టపోకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే బైల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని చంద్రమోహన్ తెలిపారు. రైతులు కూడా 17 శాతం తేమ మించకుండా, తాళ్లు లేకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అకాల వర్షాల పట్ల అప్రమత్తం ఉంటూ ధాన్యం తడవకుండా ఎత్తు పల్లాలపై ఉంచుకొని,టార్పాలిన్ లు కప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ కళాకారులు తమ లైఫ్
# సర్టిఫికెట్లను ఈనెల 25 లోగా అందజేయాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 22.** జిల్లాలో వృద్ధాప్య కాళాకారుల పింఛను పొందుతున్న వృద్ధకళాకారులు తమ లైఫ్ సర్టిఫికెట్ లను ఈ నెల 25 లోగా అందజేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛను పొందుతున్న వృద్ధ కళాకారులు ప్రతి ఏటా డిసెంబర్ మాసములో జీవించి ఉన్నట్లు లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించవలసి ఉంటుందన్నారు. కాగా ఇప్పటి వరకు సమర్పించని వృద్ధ కళాకారులు ఈ నెల 25 లోగా కలెక్టరేట్ లోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించవలసినదిగా ఆయన సూచించారు. ఇట్టి లైఫ్ సర్టిఫికెట్ లను సాంస్కృతిక సంచాలకుల వారికి పంపవలసి ఉంటుంది కాబట్టి, వెంటనే లైఫ్ సెర్టిఫికెట్ తో పాటు, బ్యాంకు ఖాతా నెంబర్ జిరాక్స్ ప్రతిని కూడా సమర్పించవలసినదిగా ఆయన సూచించారు.

# చిత్రకళాకారులను సన్మానించిన ఎస్ఐ



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 22** చిత్ర కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని బిచ్కుంద మండల కేంద్రంలో చిత్రకళాకారులకు బిచ్కుంద ఎస్ఐ మోహన్ రెడ్డి మెమొంటోలు శాలువతో సత్కరించారు. రచ్చ జగన్నాథ్ స్మృతి సమితి తరపున కళాకారుల దినోత్సవం ఏర్పాటు చేసిన సమావేశంలో పలు చిత్ర కళాకారులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బాసబాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రచ్చ శివకాంత్, ఉపాధ్యాయులు ముత్యాల సందీప్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ రామ జయ రామ జయ జయ రామ పారాయణం



**రుద్రూర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో గల హనుమాన్ మందిరం వద్ద హనుమాన్ చాలీసా కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే విజయం తారక మహామంత్రాన్ని 24 గంటల పాటు నిర్వీరామంగా కొనసాగుతుందని ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. ఈ పారాయణం ఈ రోజు ప్రారంభమై మంగళవారం ముగుస్తుందన్నారు. ఇందులో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొని శ్రీ రామ నామ మంత్రాన్ని జపించారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రముఖ వక్త సురేందర్ చే ప్రవచనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర ఆలయ
# చైర్మన్‌కు ఘన సన్మానం



**రుద్రూర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి మందిరం వద్ద సోమవారం వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ మేక వెంకటేశ్వర్ రావుకు హనుమాన్ స్వాములు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆలయ పూజారి శివ అప్ప, 108 హనుమాన్ మాల ధరించిన వంజరి శ్రీనివాస్ స్వామికి హనుమాన్ స్వాములు ఘనంగా సన్మానించారు. శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో హనుమాన్ స్వాముల కొరకు సన్నిధానం, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించిన మేక వెంకటేశ్వర్ రావుకు హనుమాన్ స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు శివ స్వామి, సన్నీ స్వామి, శివ స్వామి, అక్కపల్లి గంగాధర్ స్వామి, క్లిక్ రవి స్వామి, బైండ్ల అనీల్ స్వామి, పుట్టి నవీన్ స్వామి, పుట్టి నిఖిల్ స్వామి, సాకేత్ స్వామి, వంజరి రాజు స్వామి, సందీప్ గౌడ్ స్వామి, శంకర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోల్ వాసికి చైర్మన్ బాధ్యతలు



**సిరికొండ, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, హొన్నాజీపేట్ సొసైటీ వైస్ చైర్మన్ మామిడి రాములు కి సోమవారం చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తున్నట్లు డిసిఓ శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఇంతకుముందు చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన రాజేందర్ రెడ్డి పై అవిశ్వాసం నెగ్గడంతో కొత్త చైర్మన్ ను ఎన్నుకునే వరకు మామిడి రాములు చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.ం

# బాధిత కుటుంబానికి పరామర్శ



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 22 :** రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో ఇటీవల పదవ తరగతి విద్యార్థి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బోధన్ మాజీ ఎమ్మెల్యే మమ్మద్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా కుటుంబీకులను మంగళవారం పరామర్శించారు. కుటుంబులకు మనోధార్యాన్ని కోల్పోవద్దని అన్నారు. ఆమె వెంట ఎంపిటిసి అసద్ బేగ్, బిఆర్ఎస్ నాయకులు గౌస్, మెషిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చికెన్ సెంటర్ యజమాని దారుణ హత్య

★డబ్బులకోసం యజమానిని హత్య చేసిన వర్కర్లు ★ పరారీలో నిందితులు, కేసు నమోదు చేసిన పోలీసులు

**జగదేవపూర్, ఏప్రిల్22(ప్రజాజ్యోతి):** డబ్బుల కోసం యజమానిని హత్య చేసిన సంఘటన మండల కేంద్రమైన జగదేవపూర్‌లో సోమవారం కలకలం సృష్టించింది. సంఘటనకు సంబంధించి ఎస్ ఐ చంద్రమోహన్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తూప్రాన్ మండలం వెంకటాపూర్ పిటి గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి మహిపాల్ రెడ్డి (40)అనే వ్యక్తి గత ఏడాదిన్నర క్రితం జగదేవపూర్ లో రాంరెడ్డి చికెన్ సెంటర్ ను నడుపుతున్నారు. కాగా బీహార్ కి చెందిన ఇద్దరు వ్యక్తులు చికెన్ సెంటర్ లో ఉపాధి పొందుతున్నారు. వారు రంజాన్ పండుగ సందర్భంగా సొంత గ్రామానికి వెళ్లారు. వారి స్థానంలో బీహార్ కి చెందిన మరో ఇద్దరు కూరాబల్, రూబల్ అనే వ్యక్తులు గత నెల నుంచి చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. యజమాని మహిపాల్ రెడ్డి చికెన్ షాపును నిర్వహిస్తూ జగదేవపూర్ లోనే ఉంటున్నారు. వారంలో ఒకటి లేదా రెండుసార్లు సొంత గ్రామానికి వెళ్లి వచ్చేవారు. ఆదివారం చికెన్ షాప్ లో మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఇంతలోనే ఏమైందో ఏమో గాని ప్రతి రోజు రాత్రి 8 గంటల వరకు ఉండే చికెన్ సెంటర్ ఆదివారం ఐదు గంటల వరకే మూసి వేసి



ఉంది. ఆదివారం మహిపాల్ రెడ్డి భార్య నాలుగు గంటల ప్రాంతంలో ఫోన్ చేసి బంధువుల కార్యక్రమం రావాలని కోరగా సోమవారం ఆర్డర్ ఉందని అది ఇచ్చి వెంటనే వస్తానని చెప్పారు. మళ్లీ సాయంత్రం భార్య మానస ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. వెంటనే మహిపాల్ రెడ్డి సోదరులు శ్రీపాల్ రెడ్డి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో రాత్రి 9 గంటల ప్రాంతంలో మరోసారి ఫోన్ చేయగా స్విచాఫ్ రావడంతో సోమవారం ఉదయం చికెన్ షాప్ ఎదురుగా ఉన్న ఓ దుకాణం నిర్వాహకులకు ఫోన్ చేశారు. ఫోన్ చేసి మహిపాల్ రెడ్డి ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని చెప్పగా దుకాణం ఉందా లేదా అని వివరాలు సేకరించారు. దీంతో ఆ దుకాణం యజమాని దుకాణం మూసి ఉందని చెప్పడంతో వారు వెంటనే జగదేవపూర్ కు చేరుకున్నారు. షటర్ మూసి ఉండడంతో తెరిచి చూడగా దుకాణంలో ఎవరు లేరు. దీంతో దుకాణం మొత్తం కలియతిరిగారు. వస్తువులన్నీ చిందరవందరగా ఉండడంతో అనుమానం వచ్చి ఓ మూలకున్న దుప్పట్లను చూసేసరికి మహిపాల్ రెడ్డి మృతదేహం లభ్యమయింది. ఒంటిపై గాయాలు ఉండడం చేతుకాలకు వైర్లు కట్టు ఉండడంతో అనుమానం వచ్చి వెంటనే జగదేవపూర్ పోలీసులకు సమాచారం అందించారు.

సంఘటన స్థానానికి ఎస్సై చంద్రమో హన్ వచ్చి మహిపాల్ రెడ్డి మృతుహాన్ని పరిశీలించారు. అ లాగే అక్కడ సీసీ కెమెరాలు గల్ల పెట్టాలని పరిశీలించగా సీసీ కెమెరా వైర్లను తెంపి ఉండడం, డివిఆర్ భవనం వెనుక ప్రాం తంలో ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనం తరం సిఐ మహేందర్ రెడ్డి సంఘటన స్థలం చేరుకొని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం సంఘటన స్థలం చేరుకొని ఆధారాలను సేకరించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

## 25న సిద్దిపేటకు హోంమంత్రి అమిత్ షా రాక




మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఈనెల 25న ఎన్నికల ప్రచారసభలో పాల్గొనడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సిద్దిపేటకు వస్తున్నారని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం లోని డిగ్రీ కాలేజ్ మైదానంలో ఉదయం 11 గంటలకు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో హోంమంత్రి అమిత్ షా తో పాటు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా పాల్గొంటారని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కలెక్టర్ గా ఉండి కాంట్రాక్టర్ అవతారమెత్తాడని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావు, నాయకులు సంతోష్, గోనె మార్కండేయులు, కొత్తపల్లి వేణుగోపాల్, బైరి శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగోని పద్మా లింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి ఎంపీ బరిలో మెదక్ నుండి రాష్ట్ర అధ్యక్షుని కుమారుడు పోటీ

**సిద్దిపేట ఏప్రిల్21,(ప్రజాజ్యోతి):** ఎన్నికల ఊపు, హీట్ పెరుగుతున్న వేళ మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ (తెలంగాణ రాజ్యసమితి) అభ్యర్థి గా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలకు చెందిన తుపాకుల మురళి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. కొన్ని నెలల క్రితం సిద్దిపేట అర్బన్ మండలం, పొన్నాల గాంధీ నగర్ కు చెందిన తుపాకుల బాల్ రంగం టిఆర్ఎస్ తెలంగాణ రాజ్యసమితి పార్టీ పేరిట గుర్తింపు కావాలని ఎన్నికల కమిషన్ కు దరఖాస్తు పెట్టుకున్నారు. ఆ తర్వాత ఆ దరఖాస్తును గుర్తిస్తూ తెలంగాణ రాజ్యసమితి పేరిట గ్యాస్ సిలిండర్ గుర్తును కేటాయిస్తూ ఎన్నికల కమిషన్ అనుమతులు ఇచ్చింది. అప్పటినుండి ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా బాల్ రంగం కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తుపాకుల మురళి కూడా పార్టీలో రాష్ట్ర ఉపాధ్యక్షుని గా కొనసాగుతున్నారు. తుపాకుల మురళి తమ్ముడి భార్య బిఆర్ఎస్ సిద్దిపేట అర్బన్ మండల జడ్పిటిసిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు.




తుపా కుల బాల్ రంగం కూడా ఇంకా బీఆర్ఎస్ సభలకు హాజరవుతూనే టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడుగా పదవులు నిర్వహిస్తున్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ తో స్నేహపూర్వక మద్దతు ఉంటుందని ప్రకటించి ప్రస్తుతం ఎంపీ అభ్యర్థిగా మెదక్ నుండి తన కుమారుడిని బరిలోకి దింపడంతో రాజకీయంలో ఆసక్తి చర్చ మొదలైంది.

# కాంగ్రెస్ ఝూటా పార్టీ



- తెలంగాణ, సిద్దిపేట అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం
- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు
- రైతులకు కాంగ్రెస్ అన్యాయం
- రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు వంగ నాగిరెడ్డి
- రంగధాంపల్లిలో బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం

**సిద్దిపేట అర్బన్(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ 420 హామీల తో ప్రజలను మోసం చేసిందని, అదొక పెద్ద ఝూటా పార్టీ అని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు వంగ నాగిరెడ్డిలు అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణ మూడో వార్డు రంగధాంపల్లిలో బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు సిద్దిపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి బీఆర్ఎస్ పార్టీయే కారణమన్నారు. మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రత్యేక కృషి తోనే సిద్దిపేట అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ అభివృద్ధిని వివరించాలని కోరారు. కాంగ్రెస్ బుటకపు హామీలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉచిత కరెంటు గురించి క్షుణ్ణంగా వివరించాలని, అందరూ కలిసికట్టుగా పని చేసి సిద్దిపేట పట్టణంలోనే అత్యదిక మెజారిటీ మూడవ వార్డు నుండే రావాలని, అందుకు ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు.

**రైతులకు కాంగ్రెస్ అన్యాయం: వంగ నాగిరెడ్డి**

రైతులను అన్యాయం చేసింది కాంగ్రెస్ అని రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు వంగ నాగిరెడ్డి అన్నారు. రైతులకు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని విస్మరించిందన్నారు. కార్యకర్తలు కంకణబద్ధులై బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట రాం రెడ్డిని భారీ మేజారీటి గెలిపిచ్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ దుర్గారెడ్డి, ప్రతాప్ రెడ్డి, దబ్బెట శ్రీనివాస్, ప్రశాంత్, రాంచంద్రరెడ్డి, నిమ్మ ప్రతాపరెడ్డి, పొట్ల చెరువు అంజనేయులు, జీకురి తిరుమల్, జీకురి శ్రీనివాస్, పొట్లచెరువు హరీశ్, ఈర్ల లింగం, బొడిగె ఆంజనేయులు గౌడ్, జంపల్లి సత్యనారాయణ, గాడిచెర్ల యాదగిరి, శేఖర్, లింగం, రామకృష్ణ గౌడ్, శివకాంత్, సత్తయ్య, సంజీవరెడ్డి, ముఖేశ్ యాదవ్, సింగారం శ్రీనివాస్, దబ్బెట యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు ఉత్తమ సేవా పథకం




**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక (కుకునూరు పల్లి) :** సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సారం పల్లి రమేష్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2023 ఉత్తమ సేవా పథకం లభించింది. శనివారం రోజు సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయం లో సీఐ లతీఫ్, కుకునూరు పల్లి ఎస్ఐ పి. శ్రీనివాస్ ఆద్వర్యంలో సీపీ అనురాధ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు తో పాటు పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు నగదు, రివార్డ్స్ అందజేశారు. కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సివిల్స్ సాధించిన అఖిల్ కు సన్మానం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** ఇటివల ప్రకటించిన సివిల్స్ ఫలితాల్లో 321 ర్యాంకు సా ధించి స్వగ్రామమైన కొండపాకకు వచ్చిన బుద్ధి అఖిల్ యాదవ్, ఆయన తండ్రి నరేశ్ ని కొండపాక గ్రామ అంబేడ్కర్ సంఘం సభ్యులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో మంది విద్యార్థులకి అఖిల్ స్ఫూర్తిగా నిలిచారని, యువత అఖిల్ నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్, అంబేడ్కర్ సంఘం సభ్యులు పర్షరాములు, బాల కిషన్, దర్గయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్రగాయాలు



**చేర్యాల ప్రజాజ్యోతి:** తాటిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల గ్రామానికి చెందిన గొట్టిపర్తి నరసయ్య గౌడ్ వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలు జారి తాటిచెట్టు పై నుండి కిందపడిపోయాడు. దీంతో నడుముకు, తీవ్రగాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## డైరెక్టర్ రామచందర్ కలిసిన టిఎన్జీవోలు



**మెదక్ ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ రామచందర్ ను స్థానిక పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సోమవారం మెదక్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు దొంత నరేందర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించారు. మెదక్ జిల్లా గోపాలమిత్ర సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఆయనతో కలిసి 317 జీవోతో నష్టపోయిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల గురించి చర్చించారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శి పంపరి శివాజీ, పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, లింగమూర్తి కోశాధికారి రాకేష్ లతోపాటు జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య ఉన్నారు.

## వాయిదా పడ్డ సర్వసభ సమావేశం.....




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** పెద్ద శంకరంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం సోమవారం ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు విచ్చేయనందున వాయిదా వేస్తున్నామని ఎంపీడీవో రఫిక్ ఉన్నిస తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహణపై పాత్రికేయులకు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదు. ప్రస్తుత వేసవి కాలం కావడంతో తో పాటు సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికార పాలనలో పలు సమస్యలు గ్రామాలలో తాండవిస్తున్నాయి. మండల సర్వసభ్య సమావేశం కేవలం సంతకాలకు కోసం మాత్రమే నిర్వహిస్తున్నట్టు గా ఉందని పలువురు సభ్యులు మండిపడుతున్నారు.....

## బీసీ గురుకులకు కొడకంచి ఆయుశ్రీ గౌడ్ ఎంపిక



**శివ్వంపేట ప్రజాజ్యోతి:**బీసీ గురుకుల పాఠశాల 5వ తరగతికి కొడకం చి ఆయుశ్రీ గౌడ్ ఎంపికయ్యారు. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి కొడకంచి గణేష్ గౌడ్ కూతురు 4వ తరగతి చదువు తున్నారు.బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాశారు.వెలువడిన ఫలితాల్లో కొడకంచి ఆయుశ్రీ గౌడ్ నర్సాపూర్ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల(రావెల్లి)కు ఎంపికయ్యారు. కూ తురి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి శిలాన్యాసం



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** మండల కేంద్రమైన శివ్వంపేట లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి ఆదివారం శిలాన్యాసంచేశారు.గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి నిర్మించేందుకు చర్యలు చేపట్టారు,అందులో భాగంగా ఆదివారం ఉదయం ఐదు గంటల నుండి పురోహితులు వామన శర్మ ఆధ్వర్యంలో శిలాన్యాసం కార్యక్రమంలో భాగంగా హోమాలు,ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.గౌడ సంఘం సభ్యులు సాంప్రదాయ దుస్తులు పూజ కార్యక్రమం పాల్గొని,అత్యంత భక్తి శ్రద్ధలతోశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి శిలాన్యాసం నిర్వహించారు,ఈ సందర్భంగా గౌడ సభ్యులు మాట్లాడుతూ ఎల్లమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ (శిలాన్యాసం) చేసుకోవడం సంతోషంగా ఉంది అన్నారు, ఆలయ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## నీలం మధు గెలుపునకు సైనికులా పనిచేయాలి



**జగదేవపూర్, ఏప్రిల్22(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలని డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి వంటేరు రవీందర్ రెడ్డి, సీతమ్మ గారి చంద్రా రెడ్డి, తోట భగవాన్ రెడ్డి, చెక్కల సుధాకర్, జొన్న శ్రీనివాస్ రెడ్డిలు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రతి ఇంటికి ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ లో చేరడం జరుగుతుందన్నారు. మెదక్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి నీలం మధు గెలుపుకు ప్రతిఒకరు సైనికులా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎంపిటీసి మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మల్లేశం, రమేష్, పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేత



**చిన్నకోడూరు ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం రామునిపట్ల గ్రామానికి చెందిన మేడ స్వరూప - చంద్రం గౌడ్ కుమార్తె సారిక (భార్గవి) వివాహానికి కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు సోమవారం పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ సత్యం, భారత్, వై. సురేందర్ గౌడ్, కొండ రాజ్ కుమార్, ఎజాస్ పటేల్, రాముని పట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ గుడి వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవం మే 2వ తారీఖు నుంచి 5 వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మాజీ మంత్రి ఈటల రాజేందర్, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ లకు దుద్దెడ ముదిరాజ్ సంఘం తరఫున ఆహ్వాన పత్రాన్ని అందజేసి వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షులు మిద్దె శివకుమార్, పెద్దమ్మ గుడి కమిటీ అధ్యక్షుడు కాట రమేష్, ప్రధాన కార్యదర్శులు పోతుగంటినాగరాజు, చిలుముల శ్రీనివాస్, కోశాధికారులు చిలుముల కనకయ్య, పోతుగంటి నర్సింగారావు, కాట యాదగిరి, కమిటీ సభ్యులు పాతర్ల కొండల్, జగపతి నాగరాజు, మిద్దె భూమయ్య, కాట నరేష్ , దయ్యాల బాలనర్సు, దుస్స చంద్రం, మంతూరి శంకర్ చిలుముల కనకయ్య, తిరుపతి కనకయ్య, కుల పెద్దలు, ముదిరాజ్ సంఘం కమిటి, పెద్దమ్మ గుడి కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోటింగులో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలి

**- ఒకే కుటుంబంలో ముగ్గురు నలుగురు పనిచేస్తున్నారు,**
**- ధారూర్ కోట్ పల్లి మండలాల వారికి ప్రాధాన్యత ఇవ్వలి,**
**- మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పై నిరుద్యోగుల అగ్రహం,**

ధారూర్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి)
కోట్ పల్లి ప్రాజెక్ట్ లో కయా కింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోటింగులో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని ఒకే కుటుంబంలో ముగ్గురు నలుగురు ఉండడంతో మిగిలిన యువకులకు నిరుద్యోగులకు అవకాశం లేకుండా పోతుందని యువకులు నిరుద్యోగులు అగ్రహం వ్యక్తం చేశారు.ధారూర్ మండలం కోట్ పల్లి మండలాలా యువతి యువతకు అవకాశం కల్పించవలసింది పోయి వేరే మండలాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.సోమవారం నాడు యువకులు నిరుద్యోగులు దోం(డంపల్లి కాశీనాథ్,దో(డంపల్లి రమేష్,దోమరమేష్,చాకలి శేఖర్,మెట్లు కుంట సంగప్ప,తదితరులు ఓ ప్రకటనలో విశ్వేశ్వర్ రెడ్డి పై విమర్శలు చేశారు.గతంలో ఎంపీగా ఉన్నప్పుడు నాగసముందర్ గ్రామాన్ని దత్తత పేరుతో తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా కోట్ పల్లి ప్రాజెక్టులో తన స్వలాభం కోసం బోటింగ్ ఏర్పాటు చేసుకొని గ్రామంలో నిరుద్యోగులను వదిలి ఇష్టం ఉన్నవారిని నియమించుకుంటున్నారని వారు ఆరోపించారు.విశ్వేశ్వర్ రెడ్డికి బోటింగ్ పై ఉన్న ప్రేమ నిరుద్యోగ యువతి యువతపై లేదని ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న గ్రామాల నిరుద్యోగులను గాలికి వదిలిపెట్టి వేరే మండలాలకు చెందిన వాళ్లను నియమించుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.బోటింగ్ లో ఒకే వర్గానికి చెందిన వారికి అవకాశాలు ఇస్తూ మిగిలిన వర్గాలకు పని చేసుకోవడానికి అవకాశం ఇవ్వడం లేదని వారు అన్నారు.పై చదువులు చదువుకొని ఎక్కడ ఉపాధి అవకాశాలు లేక కనీసం ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన బోటింగ్ లో పని చేసి బ్రతుకుదాం అంటే అవకాశం ఇవ్వడం లేదని వారు అన్నారు. ఇప్పటికైనా కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పందించి నిరుద్యోగులకు ప్రాజెక్టు లో అవకాశం కల్పించాలని వారు కోరారు. లేనియెడల యువకులు నిరుద్యోగులు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తానని వారు అన్నారు.



అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి.
ప్రాజెక్ట్ లో ఏర్పాటుచేసిన బోటింగ్ లో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని దో(డంపల్లి కాశీనాథ్ నిరుద్యోగి మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కోరారు.



పని చేసుకోవడానికి అవకాశం కల్పించాలి.
కయా కింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోటింగ్ లో నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని దో(డంపల్లి రమేష్ అన్నారు.

## ఓబీసీ అభివృద్ధికి ప్రత్యేక కృషి

**సునీతమ్మ చేరికతో ఓబీసీకి కొత్త బాటలు**
**సునీతమ్మ గొప్పతనానికి ఆమెకు అందిన పదవే నిదర్శనం**
**వికారాబాద్ జిల్లా కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా**

యాలాల్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర ఓబీసీ డిపార్ట్మెంట్ కన్వీనర్ గా తాండూరు మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్ ఎన్నిక కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా



అన్నారు. సోమవారం యాలాల మండలం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బస్వరాజ్, భోజిరెడ్డి, రాఘపూర్ శ్రీనివాస్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్,మధుసూదన్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి , జి రవీందర్ లతో మర్యాదపూర్వకంగా వారిని కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీలో తప్పకుండా లభిస్తుందన్నారు. అందుకు సునీత సంపత్ ను రాష్ట్ర ఓబిసిటీ డిపార్ట్మెంట్ కన్వీనర్ గా నియమించడమే నిదర్శనం అన్నారు. ఓ బి సి పార్టుమెంటుకు సునిత సంపత్ కచ్చితంగా వన్నె తెస్తుందన్నారు. గత ప్రభుత్వం ఓబీసీలను చిన్నచూపు చూడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల మత భేదం లేకుండా అందరికీ సమాన న్యాయం చేస్తుందన్నారు.

## సమ సమాజ స్థాపన లక్ష్యంగా లెనిన్ జయంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

పరిగి, ఏప్రిల్ 22 : (ప్రజా జ్యోతి)
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 22 న సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం, అదేవిధంగా లెనిన్ 154వ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలో నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై. మహేందర్ పరిగి డివిజన్ కార్యదర్శి బి.





మల్లేష్ మాట్లాడుతూ భారత దేశంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నేటికి 55 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా దీని స్ఫూర్తితో దేశంలో ఉన్న అసమానతలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పీడిత ప్రజల విముక్తి సమ సమాజ స్థాపన లక్ష్యంగా లెనిన్ జయంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆవిర్భావం జరిగిందని అన్నారు. పెట్టుబడిదారీ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా సమరసిల పోరాటాలు నిర్వహించిన చరిత్ర విప్లవోద్యమానికి ఉన్నదని అన్నారు. ఈ పోరాటాల ద్వారానే అనేక చట్టాలను సాధించామన్నారు దేశంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంతరాలను తొలగించి సమ సమాజ స్థాపన కోసం పోరాటాలు నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కె బసిరెడ్డి, శ్రీకాంత్, శివకుమార్, బి మహేందర్, శ్రీశైలం, కె నర్సింలు, సత్తయ్య, హెచ్ జంగయ్య పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు, ఆర్ఎంపీలు నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు

- హెచ్చరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్
- ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ క్లినిక్ నిర్వహిస్తే చర్యలు
- ప్రైవేటు ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ మెజర్స్ కలిగి ఉండాలి

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):
ప్రైవేటు ఆసుపత్రులు, ఆర్ఎంపి, పి.ఎం.పి లు నిబంధనలు ఉల్లంఘించి వైద్యం చేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ హెచ్చరించారు. జిల్లా లోని ఆర్ఎంపి అండ్ పి ఎం పి లు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదని ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, వారు వైద్యం అందిస్తున్న కేంద్రంపై ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ఉండాలని అన్నారు. ఈ ప్రథమ చికిత్స కేంద్రం లో పడకలు ఉండకూడదని, ఎలాంటి శాంపిల్ మందులు, యాంటిబయోటిక్స్ వినియోగించ కూడదని తెలిపారు. ఆయుష్ వైద్యులు కూడా అలోపతి వైద్యం చేయరాదని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ౧ 2010 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంబిబిఎస్ అంత కంటే పై స్థాయి డిగ్రీ ఉన్న వారు మాత్రమే హలోపతి వైద్యం చేయాలనితెలిపారు. అలోపతి వైద్యం చేయుటకు అర్హత కలిగిన వైద్యులు తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే ప్రాక్టీస్ చేయాలని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డైగ్నోస్టిక్ సెంటర్ లు, ఖచ్చితంగా రిజిస్టర్ చేసుకోవాలని మరియు స్కానింగ్ సెంటర్ ల నిర్వాహకులు, గైనకాలజిస్టులు పిసి అండ్ పిఎన్డిటి యాక్టు తోపాటు ఎంటిపీ యాక్ట్ ల ప్రకారం



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే ప్రాక్టీస్ చేయాలని లేని యెడల పైచట్టాల నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యల తో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రి పని వేళలలో ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తున్నట్లయితే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ మెజర్స్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ మెజర్స్ తప్పక కలిగి ఉండాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కు వారి సహాయకులకు స్పష్టంగా కనిపించే విధంగా ఆసుపత్రిలో అందించే సేవలు వాటి రెట్ల వివరాలు డిస్ప్లే చేయాలని తెలిపారు.

## ధాన్యం సేకరించెందుకు కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):
యాసంగి సీజన్ లో రైతుల నుండి ధాన్యాన్ని సేకరించేందుకు కొనుగోలుకేంద్రాలు అన్ని సిద్ధంగా ఉన్నట్లు అదనపు కలెక్టర్







లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారము సాయంత్రం సివిల్ సప్లయ్ కమిషనర్ ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయ్ అధికారులతో మాట్లాడుతూ జిల్లా లో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారము లోనే ప్రారంభించడం జరిగిందని, జిల్లా మొత్తం 1,19,350 అంచనా ప్రకారం మెట్రిక్ దాన్యం వస్తుందని తెలిపారు. ఇట్టి ధాన్యాన్నికొనుగోలు చేయుటకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే వరి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు చెల్లించి దాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని, అందరు రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఎత్తి పరిస్తితి లో మధ్య దళారీలను ఆశ్రయి%శీ%చవద్దని ఆయన కోరారు . వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం టెంట్లు, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):
చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇవాళ రాజేంద్రనగర్లోని ఎంఆర్ఓ కార్యాలయంలో తన నామినేషన్ను పత్రాలను దాఖలు చేశారు. కేంద్ర వాణిజ్యం,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్, రాజ్యసభ సభ్యులు, బిజెపి,ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కే.లక్ష్మణ్ వెంట రాగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.
ఈ సందర్భంగా పీయూష్ గోయెల్ మాట్లాడుతూ..ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికన్నారు.నరేంద్ర మోదీ మూడో సారి ప్రధాని మంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎదురులేదన్నారు.ప్రతిపక్షాలు తమ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఇండియా కూటమి పేరుతో ఏకమయ్యాయన్నారు. అయితే ఆ కూటమిలోని పార్టీలకు ఒకరంటే మరొకరికి పడదని పియూష్ గోయెల్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కేరళకు వెళ్లి విజయన్ ను, బెంగాల్ కు వెళ్లి మమతా బెనర్జీని విమర్శించడం ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. ఇక దేశంలోని నిరుపేదలు, మహిళలు, వృద్ధులు, యువత సహా అన్ని వర్గాల ప్రజల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తోందని పియూష్ గోయెల్ తెలిపారు. మోదీ అనుసరించిన సమర్థవంతమైన విధానాలతో భారతదేశంలో పేదరికం తగ్గిందని ఆయన చెప్పారు. 2030నాటికి భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని గోయెల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2030 నాటికి దేశంలో పేదరికం అంతరించిపోనుందని ఆయన అన్నారు. ఇక చేవెళ్ల నియోజవర్గంలో తాను భారీ మెజార్టీతో గెలువబోతున్నానని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు తన గెలుపులో భాగం కాబోతున్నారని ఆయన చెప్పారు.దేశం కోసం అహర్నిశలు పని చేస్తున్న నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేయడానికి చేవెళ్ల ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు.తాను ఎంపీగా విజయం సాధించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులను తీసుకొచ్చి చేవెళ్లను అభివృద్ధి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. కేంద్రంలోని మోదీ



ప్రభుత్వం చేపట్టిని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు రాష్ట్రంలో అమలు కాకపోవడంతో ప్రజలు నష్టపోయారని ఆయన చెప్పారు. ఇక రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన చెప్పారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు రవికుమార్ యాదవ్, అందెల శ్రీరాములు, వీరేందర్ గౌడ్ తో పాటు.. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాలి

**డిహెచ్ఎటి చైర్మన్ మణికొండ వేదకుమార్ పిలుపు**

హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :
నగర చరిత్ర, వారసత్వంపై ఎన్నో ఏళ్లుగా కృషి చేసినప్పటికీ నేడు మరెన్నో గుప్త సంపదలను కనుగొన్నానని దక్కన్ హెరిటేజ్



అకాడమీ ట్రస్ట్(డిహెచ్ఎటి) చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. నేడు సందర్శించిన చారిత్రాత్మక కట్టడాలు ఏకాంతంగా, చెల్లాచెదురుగా ఉన్నాయని, పురాతన కట్టడాలను పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈ మేరకు డిహెచ్ఎటి సహకారంతో వాయిస్ ఆఫ్ హెరిటేజ్ బ్యాడ్జ్ ప్రోగ్రామ్-2024లో భాగంగా ఐకామోస్ ఇండియా ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ని హష్మత్ గంజ్ గేట్, క్లాక్ టవర్, రెసిడెన్సీ సర్జన్స్ బంగ్లా, ఇతర రెసిడెన్సీ ఏరియాలో నిర్వహించారు. యంగ్ డైనమిక్ కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సీహెసీహెచ్ బిందు భార్గవి 50 మంది భాగస్వాములతో బ్రిటీష్తో అనుబంధించబడిన అసురక్షిత వారసత్వ నిర్మాణాలను ఉదాహరణలుగా చూపుతూ ఈ హెరిటేజ్ వాక్ని నిర్వహించారు. హష్మత్ గంజ్ గేట్, క్లాక్ టవర్, రెసిడెన్సీ సర్జన్స్ బంగ్లా, బ్యాంకు వీధి, నివాస గోడ చరిత్రను వివరించారు. ట్రూప్ బజార్లో ఉన్న పామర్స్ సమాధి, నిర్లక్ష్య స్థితిలో ఉన్న పాత లక్ష్మీ నారాయణ దేవాలయం వద్దకు తీసుకెళ్లారు. ఐకోమోస్ సౌత్ జోన్ ప్రతినిధి ప్రొఫెసర్ జీఎస్వి.సూర్య నారాయణ మూర్తి, సీనియర్ కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ లతో ఆయన హైదరాబాద్ ఒక గొప్ప వారసత్వ సంపదగా నిలుస్తుందని అన్నారు. సీనియర్ కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ అర్.ఇందిరా కొల్లి హెరిటేజ్ నిర్మాణాలు ముఖ్యంగా ఆంగ్లో వెర్నాక్యులర్ స్కూల్ను ఇటీవల కూల్చివేసి, దాని స్థానంలో కొత్త నిర్మాణంతో నష్టపోవడాన్ని చూసి ఆశ్చర్యపోయారు. జేఎన్ఎఫ్ యూ విద్యార్థినులు శ్వేత, వైష్ణవిలు రూపొందించిన శీఘ్ర స్కెచ్లను హెరిటేజ్ వాక్ లో ప్రదర్శించారు. వాక్ లో పాల్గొనే తమ అనుభవాలపై రీల్స్, పోస్టర్లు, షార్ట్ వీడియోలను తయారు చేసిన వారికి బహుమతులు ఇవ్వబడుతుందని విద్యార్థులకు తెలిపారు. తదుపరి సెషన్ను ఈ నెల 27 న మూసీ, అక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ సతీష్, డా.వసంత శోభ, అర్.బిందు భార్గవి, సీనియర్ ఆర్కిటెక్ట్ స్రవంతి నర్రా తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు అడుగుతున్న పంచాయతీ కార్మికులను టార్గెట్ చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు...?

-పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి.
-గ్రామపంచాయతీ కార్మికులకు ఐడి కార్డులు ఇన్సూరెన్సు వెంటనే ఇవ్వాలి.
-సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మైపాల్

నవాబు పేట్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)
చేసిన పనికి జీతం అడిగినందుకు నవబుపేట్ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు ఎవరైతే జీతం అడుగుతున్నారు వారిని టార్గెట్ చేస్తూ విధుల నుంచి తప్పుకోమని భయాందోళనకు గురి చేస్తున్నారని ఇది సరైన ధోరణి కాదని గ్రామపంచాయతీ కార్యదర్శులు పని చేయించుకోవాలి కానీ చేసిన పనికి వేతనం అడిగితే విధులలో నుంచి తొలగిస్తామనేది బెదిరించడం సరైన



విధానం కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి నవాబు పేట్ మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులపై గ్రామపంచాయతీ కార్యదర్శి చేస్తున్న దౌర్జన్యాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. 5 నెలల జీతం పెండింగ్లో ఉంటే వారి గృహములో ఏం తినాలి కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న పంచాయతీ కార్మికులపై గ్రామపంచాయతీ కార్యదర్శులు దురుసుగా ప్రవర్తించి వారిని భయాందోళనకు గురి చేయడం ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. గ్రామపంచాయతీలో డబ్బులు లేవని ఫైనాన్షియల్ ఇయర్ అని అందుకే ఆపినామని చెబుతున్న మాటలు సరియైనది కాదని తెలిపారు. ఐదు నెలలుగా వారి కుటుంబ జీవన ఉపాధి గడపడానికి ఎన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వ అధికారులు కూడా గమనించాలని తెలిపారు. వారి గృహానికి కావలసిన నిత్యవసర సరుకులు తీసుకోవడం కోసం అప్పులు చేసి మరి కుటుంబాన్ని నెట్టుతున్న సమయంలో గ్రామపంచాయతీల యొక్క మాట తీరు సరైన విధంగా లేకపోవడం ఎవరైతే జీతాలు అడుగుతున్నారో వారిని టార్గెట్ చేసి విధుల నుంచి బహిష్కరించమని వారిని భయభ్రాంతులకు చేయడం సరైన విధానం కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇప్పటివరకు గ్రామపంచాయతీ కార్మికులకు ఐడి కార్డు లేవు ఇన్సూరెన్స్ లేవు వీటన్నిటిని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల పట్ల గ్రామపంచాయతీ కార్యదర్శులు వారు మాట తీరును భయభ్రాంతులకు గురిచేయడానికి సరిచేసుకొని పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అన్నారు. ఈ విషయంపై డిపిఓ కలెక్టర్ అధికారులు స్పందించి వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. డ్యూటీ లో చనిపోయిన కార్మికులకు 5లక్షలు ఇవ్వాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి అన్నారు.

## డ్రైవర్ పై ప్రయాణికుడి దాడి

**- ధర్నా చేపట్టిన ప్రైవేట్ ఆర్టీసీ బస్ డ్రైవర్లు**
**దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన పోలీసులు**

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):
బస్ డ్రైవర్ పై ప్రయాణికుడు దాడి చేసిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం వికారాబాద్ బస్టాండ్ లో చోటుచేసుకుంది. ఈ దాడిని నిరసిస్తూ వికారాబాద్ ప్రైవేట్ ఆర్టీసీ బస్ డ్రైవర్లు



సోమవారం ఉదయం ఎన్నేపల్లి చౌరస్తా దగ్గర బస్సులను ఆపి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు మాట్లాడుతూ, ఆదివారం మధ్యాహ్నం బస్సులు నిలిపి వికారాబాద్ బస్టాండ్ లోని బస్సులో డ్రైవర్, కండక్టర్లు భోజనం చేస్తున్నారన్నారు. ఆ సమయంలో వికారాబాద్ మున్సిపల్ గంగారం కు చెందిన నవాజ్ అనే వ్యక్తి తన భార్యను బస్ ఏకించేందుకు వచ్చారని, భోజనం చేశాక బస్సును ట్రక్ పై పెట్టాక ఎక్కాలని బస్ డ్రైవర్ రాములు, కండక్టర్ సూచించారు. నవాజ్ త్వరగా వెళ్లాలని ఎంత సేపు తింటారంటూ గొడవకు దిగి కొట్టినట్లు బస్ డ్రైవర్లు తెలిపారు. దాడికి దిగిన నవాజ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డ్రైవర్లు డిమాండ్ చేస్తూ వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తి నవాజ్ పై కేసు నమోదు చేసినట్లు వికారాబాద్ సిఐ నాగరాజు తెలిపారు. 100 కి కాల్ చేసి సమాచారం అందిస్తే పోలీసులు అందుబాటులోకి వస్తారన్నారు. పోలీసుల హామీ మేరకు ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు ధర్నా విరమించి బస్సులను ముందుకు నడిపించారు.

## ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం లో జరిపిటి జైపాల్, రేవల్లి రాజేష్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల వాంబే కాలనీ పాపిరెడ్డి



కాలనీ ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథులుగా ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్, రవీందర్ రెడ్డి విచ్చేసి కాంగ్రెస్ ప్రచారం ఎలా జరుగుతుంది అని వరిశీలించారు. దానిలో భాగంగా నేడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ఫలాల గురించి జనాలకు వివరిస్తూ,,, ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు చెబుతూ,, ఓటును కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు వేసి,, ఎంపీ రంజిత్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను ప్రజలను కోరారు. శేరిలింగంపల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు రేవెల్ల రాజేష్ ప్రతి ఒక్క ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అడగడం జరిగింది. రానున్న రోజులలో రంజిత్ రెడ్డి ని గెలవడం కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కోరు కమిటీ సభ్యులు కార్తీక్ గౌడ్ సీనియర్ నాయకులు రాజేందర్ శేర్లింగంపల్లి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ రాథోడ్ యూత్ ప్రెసిడెంట్ దొంతి శివకుమార్ మల్లెల జయ మల్లిక వాహిదా గారు జరీనా గారు పాషా మోహన్ సుజిత్ ఇంతియాజ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్‌కు మండలం నుండి భారీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి) :** నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా టి.జీవన్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా సోమవారం మెట్ పల్లి మండలం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవన్ రెడ్డి ని ఎంపీగా పెద్ద మెజార్టీతో గెలిపించాలని, అదేవిధంగా మన మండలము లో ఎక్కువ శాతం ఓట్లు వచ్చే విధంగా మనమంతా కృషి చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కిషన్ సెల్ మండల అధ్యక్షులు పిడుగుతిరుపతిరెడ్డి ,,నాయకులు దిలీప్, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, అల్లూరి సురేందర్ రెడ్డి, హరీష్ కుమార్ గుప్తా, అంజిరెడ్డి, అనిరెడ్డి రాజు, గోపిడి లక్ష్మి నరసయ్య ,నూతల పెద్దరాజు రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### బిట్టుపల్లి చెరువులో నీళ్లు
## తాగి మూడు టన్నుల చేపలు మృత్యువాత

– తమను ప్రభుత్వమే ఆదుకోవాలని మత్స్య కారుల విజ్ఞప్తి



**మంథని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** మంథని మండలం బిట్టుపల్లి చెరువులో సుమారు మూడు టన్నుల చేపలు మృత్యువాత పడ్డాయని మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గంగుల శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మారం (గద్దల పల్లి)బిత్తుపల్లి గ్రామాల్లో దాదాపు 100 కుటుంబాల మత్స్యకారులు బిట్టుపల్లి పెద్ద చెరువులో చేపల చేపల పెంపకం చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వమే ఉచితంగా చేపలు పంపిణీ చేసిందని తెలిపారు. గత వర్షాకాలంలో ఉచితంగా పంపిణీ చేసిన చేపలను బిట్టుపల్లి గ్రామ చెరువులో పెంపకానికి వేశామని తెలిపారు.ప్రస్తుతం చెరువు కింది ఆయకట్టు రైతులు తమ పంట పొలాలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు రాకపోవడంతో చెరువులో ఉన్న నీళ్లను మోటార్ల ద్వారా వరి పంటకు వినియోగించుకున్నారన్నారు.ఈ చర్య వల్ల వల్ల చెరువులో ఉన్న చేపలు 99 శాతం చనిపోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా బిట్టుపల్లి ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు గంగుల శంకర్ మాట్లాడుతూ.. సుమారు 3 లక్షల రూపాయల మేరకు చేపలు చనిపోవడం జరిగిందని మత్స్య కార్మికులకు భారీగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఇరు గ్రామాల మత్స్య కార్మికులకు ఆర్థిక సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని తమను ఆదుకోవాలని వేడుకుంటున్నామన్నారు.

## ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

– సీపీఐ (ఎం ఎల్) జిల్లా కార్యదర్శి రాజన్న పిలుపు



**గోదావరిఖని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ (ఎం ఎల్) జిల్లా కార్యదర్శి రాజన్న పిలుపు ఇచ్చారు. సోమవారం గోదావరిఖని ఈఫ్ట్ కార్యాలయంలో న్యూడెమోక్రసీ కేంద్ర రాష్ట్ర పిలుపులో భాగంగా పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వి ఐ లెనిన్ 154వ జయంతి, సి పి ఐ (ఎం-ఎల్) పార్టీ 55.వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసువులు బాసిన అమర వీరయోదులకు, విఐ లెనిన్ కు సంతాప సూచికంగా ఎర్రజెండా ఎగురవేసి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం జరిగిన సభ లో కే.రాజన్న మాట్లాడుతూ మార్క్సిస్టు మహోపాధ్యాయులు ప్రపంచ పీడిత ప్రజల విముక్తి మార్గ నిర్దేశకుడు వి ఐ.లెనిన్ చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్ ,తరిమిల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వంలో సి పి ఐ (ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావించందని ,అప్పటి నుండి నేటి వరకు దేశంలో తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చారు మజుందార్, సత్యనారాయణ సింగ్,పొట్ల రామ నర్సయ్య, నీలం రామచంద్రయ్య, పైలవాసుదేవరావు, రాయల సుభాష్ చంద్రబోస్, ఎల్లన్న, లింగన్న లాంటి ఎంతోమంది అమర వీరులు తన ప్రాణాలను పణంగా పెట్టి పీడిత తాడిత ప్రజల కోసం దున్నే వాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేద ప్రజలకు పంచారన్నారు.ఆ వీరుల స్ఫూర్తితో ఈ దేశంలో నూతన ప్రజా స్వామిక విప్లవ సాధనకు విప్లవ పార్టీ లు ఐక్యం కావాలన్నారు.ఈ దేశంలో మతోన్మాద బిజెపి 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.దేశానికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రమాద కరమని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్, పి ఓ దబ్లు జిల్లా అధ్యక్షురాలు కే. జ్యోతి, పార్టీ నాయకులు ఎం దుర్గయ్య, బి.బుచ్చయ్య,ఎం.కొమరయ్య ,ఎడ్ల రవికుమార్, డి రాజేశం, పి.మొండయ్య, గుండు రాజన్న, ఐ. సాంబయ్య, గొట్టే వెంకన్న,పయ్యావుల శ్రీకాంత్, డి రవీందర్, అర్ రాయమల్లు,యు. నంబయ్య, సదానందం, గొట్టే శంకర్, అరుణోదయ కళాకారులు సిహెచ్ అబేద్నెగో, కాసర్ల మల్లేశం.కాం పెల్లి మల్లేశం, జనగామ రాజన్న పాల్గొన్నారు.

### బాధితులకు సత్వర న్యాయం
## చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
– గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 14 ఫిర్యాదులు స్వీకరణ



**సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి)** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 14 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## కాషాయమైన అంజన్న క్షేత్రం

– ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు
– రామ హనుమాన్ నామస్మరణతో మారుమోగిన అంజన్న క్షేత్రం







**మల్యాల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** చిన్న హనుమాన్ జయంతికి వేల సంఖ్యలో దీక్షా స్వాములు భక్తులు పాదయాత్రతో వాహనాలతో చిన్న హనుమాన్ జయంతికి కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని చేరుకోవడంతో కాషాయమై రామనామ స్మరణలతో మారుమోగింది. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో సోమవారం శ్రీ హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి కొండగట్టు పుణ్యక్షేత్రం దీక్ష స్వాములు భక్తులతో కాషాయం అయ్యింది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన ఆంజనేయ స్వామికి భక్తితో మండల 41 రోజులు,అర్థ మండల 21 రోజులు,పావు మండల 11 రోజుల దీక్షలు తీసుకున్న స్వాములు భక్తితో దీక్షాకాలంలో స్వామిని కొలిచి చిన్న హనుమాన్ జయంతి స్వామిని దర్శించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ కర్ణాటక ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి మరియు రాష్ట్రంలోని నలుమూలల నుండి పాదయాత్రతో వాహనాలలో వేల సంఖ్యలో అంజన్న క్షేత్రానికి చేరుకుంటున్నారు. ఎండ తీవ్రతతో మధ్యాహ్న సమయంలో సేద తీరుతున్న దీక్ష స్వాములు భక్తులు సాయంత్రం మరియు వేకువజాము నుంచే కొండపైకి చేరుకొని స్వామివారిని దర్శించుకుంటున్నారు. వేల సంఖ్యలో దీక్షా స్వాములు మాలవిరమణ చేసి,కేశఖండనం చేసుకుని,కోనేటిలో స్నానం చేసి స్వామిని దర్శించుకుని ప్రసాదాలు తీసుకుని తిరుగు ప్రయాణమవుతున్నారు.

**ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసిన అధికారులు**

వేల సంఖ్యలో దీక్షా సమూల పాల్గొని విరమణ చేస్తారు కాబట్టి ప్రత్యేక మాల విరమణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఒక్కసారి ఒక్కసారి 200 స్వాములు విరమణ చేసేటట్లుగా ఏర్పాటు చేశారు.కేశఖండనం చేసుకుని స్వాములకు భక్తులకు మూడుచోట్ల ఏర్పాటు చేశారు. పుణ్యక్షేమ ఆచరించేందుకు కొన్నిట్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ షవర్లను ఏర్పాటు చేశారు.స్వామి దర్శనానికి క్యూలైన్లను ఏర్పాటు చేశారు.ఆలయ పరిసరాలు వేసవికాలం కృష్ణ చలో పందిళ్లు,కాళ్లు కాలకుండా కాయర్ మ్యాట్స్ ఏర్పాటు చేశారు.ఎవరైనా తప్పుపైన ఎప్పటికప్పుడు ఆలయ సమాచారం అందించేందుకు వీలుగా కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తున్నారు.ఎవరికైనాకస్మాత్తుగా ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్యం చేసేందుకు ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు.భక్తులకు సరిపడా లడ్డు పులిహోర ప్రసాదాలను తయారుచేసి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా అందజేస్తున్నారు.వాహనాల పార్కింగ్ రాకపోకలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూస్తున్నారు.
పోలీస్ శాఖ వారు ఎలాంటి ఆలోచనల జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు.

**చలివేంద్రాల ఏర్పాటు**

వేసవికాలం దృష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే స్వాములకు భక్తులకు మార్గమధ్యంలో ఆలయ అధికారులు మరియు స్వచ్ఛందంగా భక్తులు చలివేంద్రాలను ఏర్పాటు చేసి దాహాన్ని తీరుస్తున్నారు.

**ఉచిత బస్సు సౌకర్యం**

చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తుల మరియు దీక్ష స్వాముల సౌకర్యార్థం బొజ్జ పోతన్న పార్కింగ్ స్థలం నుండి దేవస్థానం వరకు 2 ఉచిత బస్సు సౌకర్యం దేవస్థానం వారిచే ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

– ఎంఈఓ దూస రఘుపతి



**సిరిసిల్లటౌన్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి)** 28 ఏండ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి వృత్తినిబద్ధతతో ఉపాధ్యాయ వృత్తికి మల్లారపు పురుషోత్తం వన్నెతెచ్చారని మండల విద్యాధికారి దూస రఘుపతి పురుషోత్తం గారి సేవలను కొనియాడారు. మొదట సిరిసిల్లలో ప్రైవేటు పాఠశాలలను స్థాపించి నిబద్ధతతో పనిచేసి స్థానికంగా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా తీర్చిదిద్దారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పురుషోత్తం ఎక్కడ పని చేసినా అక్కడ పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని, సిరిసిల్ల పట్టణంలో కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో స్టాఫ్ సెక్రటరీ బాధ్యతకు వన్నెతెచ్చారని అన్ని రంగాల్లో కుసుమ రామయ్య బాలురున్నత పాఠశాల అభివృద్ధి చెందేలా విశేష కృషి చేశారని అన్నారు. బోధనతోపాటు సామాజిక సేవలో, ఉపాధ్యాయ సంఘం నాయకుడుగా వారు విశిష్ట గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ ,నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యరేఖ, విశ్రాంత జిల్లా ఉపవిద్యాధికారి మల్లారపు రఘుపతి, విశ్రాంతర ప్రధానోపాధ్యాయులు మల్లారపు ప్రసాద్, సహ ధర్మచారిని మల్లారపు మాధవి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాయమైపోయిన హరితహారం మొక్కలు

– ప్రభుత్వ ధనం దుర్వినియోగం – చేష్టలుడిగిన అధికార గణం



**మంథని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు నాలుగు వరుసల రహదారి కోసం పెకిలించబడ్డాయి. రోడ్డు విస్తరణలో మూడు వరుసల మొక్కలు మాయం అయ్యాయి. ముందు చూపు లేని మున్సిపాలిటీ పాలకవర్గం, సింగరేణి హరిత హారం శాఖ కోట్లాది రూపాయల ప్రభుత్వ, సింగరేణి నిధులు మట్టిపాలు చేశారు.మంథని మున్సిపాలిటీలో మొక్కల పేరిట భారీగా నిధుల దుర్వినియోగం చేయడమే కాకుండా అనేక అవకతవకలు చోటు చేసుకున్నయని ఆరోపణలు వచ్చాయి. గత పాలక వర్గంలో మొక్కల పెంపకం పేరిట కాకి లెక్కల కుంభకోణం గురించి సామాజిక కార్యకర్తలు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.అర్ అండ్ బి శాఖ అనుమతి లేకుండానే టార్గెట్ కోసం మొక్కలు నాటిన మున్సిపాలిటీ,సింగరేణి, అటవీ శాఖ హరిత హారం విభాగం తీరా రోడ్డు విస్తరణలో ప్రభుత్వ శాఖల అనుమతి లేకుండానే పెద్ద ఎత్తున మొక్కలు ధ్వంసం చేసి ఎడారిగ మార్చారు. రహదారుల వెంట తవ్వకాలు జరిపే సమయంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ,ఇరిగేషన్ బోర్డు, మునిసిపాలిటీ లకు సమాచారం ఇచ్చి పనులు చేసుకోవాల్సి ఉంది. ముందు చూపు లేకుండా మొక్కలు నాటి భారీగా ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేసిన అక్రమ మొక్కల లెక్కలపై విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.

### కూచిరాజ్‌పల్లిలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ



**మంథని,ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** వార్డు సందర్శనలో భాగంగా మున్సిపల్ పరిధిలోని కుచిరాజ్ పల్లి లో మున్సిపల్ చైర్మన్, పర్యటించారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ వీలైనంత తొందరగా మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఏర్పాటుకు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు నక్క నాగేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

### అంజన్నకు ముడుపుకట్టిన నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి



**మల్యాల, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ స్వామికి నిజామాబాద్ బీఅర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మాజీ మంత్రి రాజేశం గౌడ్ పాల్గొన్నారు. ఆలయ అధికారులు పూజారులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.

### కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు నామినేషన్






**కరీంనగర్, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు సోమవారం నామినేషన్ దాఖలు వేశారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు డా కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు వోడితల ప్రణవ్, పురుమల్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కరీంనగర్ నగరంలోని జ్యోతిబా పూలే మైదానం నుండి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.

## 13 మంది నామినేషన్ల దాఖలు

**కరీంనగర్, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):** లోక్ సభ స్థానానికి పోటీ చేసేందుకు 13 మంది సోమవారం నామినేషన్లను దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి తన చాంబర్లో నామినేషన్ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. మొత్తం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నాయకులతో కలిసి వేర్వేరుగా అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. వెలిచాల రాజేందర్ రావు (కాంగ్రెస్ అభ్యర్థి, నాలుగు సెట్లు), చింత అనిల్ కుమార్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, దేవునూరి శ్రీనివాస్ (ఇండిపెండెంట్), బంక రాజు (ఇండిపెండెంట్), అబ్బడి బుచ్చిరెడ్డి (ఇండిపెండెంట్), తాళ్లపల్లి అరుణ (ఆధార్ పార్టీ), గట్టు రాణా ప్రతాప్ (సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా), చిలువేరు శ్రీకాంత్ (ధర్మ సమాజ్ పార్టీ), గవ్వల లక్ష్మి (ఇండిపెండెంట్ అభ్యర్థి), జింక శ్రీనివాస్ (ఇండిపెండెంట్), బరిగె గట్టయ్య యాదవ్ (ఇండిపెండెంట్), లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, (ఎం సిపిఐ అభ్యర్థి), ఎండీ జిషాన్ (ఇండిపెండెంట్ అభ్యర్థి) ఉన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే : భోగల శ్రీనివాసరెడ్డి

భద్రాచలం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి

మాజీ గ్రంధాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచల నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు.



ప్రచారంలో భాగంగా భోగల శ్రీనివాస్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ.... రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, గతంలో ఉన్నటువంటి పాలకుల అసమర్థత వల్ల అభివృద్ధి కుంటుపడిందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సమర్థుడు బలరాం నాయక్ ని ప్రజలు గెలిపించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారని ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసి మల్ల రాము, కాంగ్రెస్ నాయకులు అన్నేం రామిరెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భద్రాచలం శాసనసభ్యులు వెంకట్రావు

దుమ్ముగూడెం, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి

దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు గ్రామం శివారులో ఉన్న వివిఆర్ కల్యాణ మండపంలో గంగోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు బత్తుల శోభన్ బాబు మేనత్త కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు పల్లపు లక్ష్మి, అప్పారావు గారి రెండవ కుమార్తె వివాహానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించిన భద్రాచలం శాసనసభ్యుల్లం వెంకట్రావులు తె ,%జూఎెఎ% సభ్యులు నల్లపు ప్రదుర్గాప్రసాద్,జిల్లా %ూజ% సెల్ అధ్యక్షులు చింతి రేలా రవికుమార్ , భద్రాచలం టౌన్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, దుమ్ముగూడెం పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ , అడబాల వెంకటేశ్వరరావు,డివిజన్ యూత్ అధ్యక్షులు చింతి రేలా సుదీర్, సీనియర్ నాయకులు పూజారి సూర్యచంద్రరావు , యూత్ నాయకులు డింగి సందీప్ రెడ్డి, నాయకులు శేషు గారు ఆకారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన సాయి అలేఖ్యను అభినందించిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష-2023 లో 938 వ






ర్యాంక్ సాధించిన జిల్లాకు చెందిన సాయి అలేఖ్య సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాయి అలేఖ్య ను అభినందించి సత్కరించారు. సాయి అలేఖ్య బోనకల్ మండలం, గోవిందాపురం (ఎల్) గ్రామ వాస్తవ్యులు కాగా, ఆమె తండ్రి పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేయుచున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, సాయి అలేఖ్య తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## కుంచారపు జగ్గమ్మ కు కాంగ్రెస్ నాయకుల నివాళి

కారేపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామానికి చెందిన కుంచారపు జగ్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం జగ్గమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



తనయుడు విగ్నేష్, దేవాలయ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ), సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, నాయకులు గుగులోత్ భీముడు, ధారావత్ వినోద్, ఎస్ కే జానీ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలుపై కలెక్టర్ సమీక్ష

### ఎంపికైన పాఠశాలలకు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి
### వేసవిలో నీటి సమస్య రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి

వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు పనులు చేయించే విధానంపై బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశమందిరం లో డిఆర్డిఓ విద్యచందన తో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, అర్అండ్బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఈఈలతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 643 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు అయిన పనులు అన్నిటినీ రేపటికల్లా ప్రారంభించి, మే నెలాఖరుకల్లా పూర్తి చేయడానికి సంబంధించిన ప్రణాళికలను అన్ని శాఖల సమన్వయంతో సమర్పించాలని ఆదేశించారు. కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్నచిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరు



అయిన ప్రతి పనిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎలక్ట్రికల్, త్రాగునీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పని మొదలుపెట్టేముందు పూర్తి అయిన తర్వాత ఫొటోస్ ఆప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ బ్యాంకులలో కమిటీల ఖాతాలు తెరిపించాలని అన్నారు. ప్రతిరోజు పనుల పురోగతిపై నివేదికలు అందజేయాలన్నారు. వేసవి నీటి ఎద్దడి సమస్య రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేపట్టాలని, ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పరిశీలించాలని త్రాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తిన యెడల సత్వరమే చర్యలు చేపట్టి తాగునీటికి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి నీటి సరఫరా జరగాలని ఎం పి ఓ లను, పంచాయతీ సెక్రెటరీ లను సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అధిక ఉష్ణోగ్రతల దృశ్య రానున్న రోజుల్లో అత్యవసరమైతే తప్ప సెలవులపై వెళ్లరాదని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో గాలి దుమ్ములు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొని రోడ్ లు శుభ్రంగా వుండు విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, రమేష్ కుమార్, డి పి ఎం సెర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎం ఈ ఓ లు,డీఈలు, ఏ ఈ లు, ఏ పి ఎం లు, వి ఓ అధ్యక్షురాలు , మండల సమాఖ్య ప్రెసిడెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డిజిపి రవి గుప్తా పర్యటన

### భద్రాద్రి, ములుగు, భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం
### రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర డిజిపి రవిగుప్తా హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా చర్ల మండలం చెన్నాపురం, పూసుగుప్ప, ఉంజుపల్లిలో గల పోలీసు భద్రతా బలగాల క్యాంపులను సందర్శించారు. డీజీపి తో పాటు






అడిషనల్ డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి ఐపీఎస్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ ఐపిఎస్, సీఆర్పీఎఫ్ సౌత్ జోన్ అడిషనల్ డీజిపి రవిదీప్ సింగ్ సాహి, సౌత్ సెక్టార్ హైదరాబాద్ జోన్ ఐజిపి చారుసిన్హా, ఎస్ఐబి ఐజీపి సుమతి లు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. క్యాంపుల సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి డీజిపి పలు సూచనలు చేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకొని అక్కడ భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. డిజిపి గారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద పనిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్రమంగా నగదు,మద్యం రవాణాను అడ్డుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం డిజిపి తో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ములుగు ఎస్పీ డా.శబరీష్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే, ఎస్ఐబి ఎస్పీ రాజేష్, ఓఎస్డి కొత్తగూడెం సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ జితే, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, సీఆర్పీఎఫ్ అధికారులు ఆర్.కె పాండా, ఎం.కె మీనా, మోహన్, రితేష్ కుమార్ డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండాలో ముగిసిన నాభి శిల పూజ కార్యక్రమాలు.

కారేపల్లి, ఏప్రిల్22, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు సోమవారం మహా పూర్ణావతి తో వైభవంగా జరిగాయి.

గ్రామంలో శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి నాభి శిల (బొడ్రాయి), మక్తకేశ్వరి, ముత్యాలమ్మ, రణపోతురాజుల స్థిర యంత్ర ప్రాణ ప్రతిష్ట చేపట్టేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. గత మూడు రోజులుగా ఈ కార్యక్రమాలకు అంకురార్పణ చేశారు. బ్రహ్మశ్రీ ఆదినారాయణ స్వామి, వెంకట స్వామి,



పూజారుల బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. సోమవారం విగ్రహమూర్తులకు పంచామృత స్థానాలు యంత్ర ప్రాణ ప్రతిష్ట జపం శ్రీ రుద్ర నమక చమక హెూమం, బొడ్రాయి, ముత్యాలమ్మ మూర్తులకు సంబంధించిన హెూమం, బీజన్ వ్యాస ధాతున్యాస గర్తన్యాస యంత్ర ప్రతిష్ట స్థాపనలు విగ్రహమూర్తులకు నేత్రో సమ్మేళనం ధాను దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎంపీటీసీఆలోత్ ఈశ్వరి నందరాజు దంపతులతో పాటు, నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామంలోని దంపతులు పెద్ద ఎత్తున పూర్ణాహుతి హెూమ, పూజా కార్యక్రమాలలో పాల్గొని పూర్ణహుతిని నిర్వహించారు. గ్రామానికి చెందిన నిర్వహణ కమిటీ సభ్యులచే ఈ కార్యక్రమాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. సాయంత్రం బలిహరణ, అష్టదిగ్బంధనం అనంతరం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్లూరు బస్టాండ్లో ఓఆర్ఎస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ వైద్యాధికారి నవ్య కాంత్

### ఓ ఆర్ ఎస్ తీసుకోవడం ద్వారా వడదెబ్బ నుండి ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి ఉపశమనం

కల్లూరు ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ వేసవిలో ఉపశమనాన్ని కలిగిస్తుందని కల్లూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ అన్నారు.సోమవారం కల్లూరు బస్టాండ్ లో టీం సత్తుపల్లి , కల్లూరు ప్రభుత్వ వైద్యశాల వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రయాణికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ఎండ నుండి ఉపశమనం పొందేందుకు పిల్లలు,వృద్దులు,గర్బిణీ స్త్రీలు తప్పనిసరిగా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకొని వెళ్లాలని సూచించారు.ఓ ఆర్ ఎస్ ద్రావణం దగ్గర



ఉంచుకొని ప్రయాణం చేయడం వలన డి హైడ్రేషన్ అవకుండా కాపాడుకోవచ్చునని ఆయన తెలిపారు.శరీరానికి కావలసిన నీటిని లవణాలను తగు మోతాదులో అందించుట వల్ల వడదెబ్బ నుండి ఉపశమనం లభిస్తుందని అన్నారు.నాలుగు చెంచాల ఓఆర్ఎస్ పొడిని ఒక లీటర్ నీటిలో కలుపుకొని త్రాగినట్లయితే ఎండ నుండి కాపాడుకున్న వారవుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.కల్లూరు బస్టాండులో ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్రాజెక్టులు కావలసినన్ని అందుబాటులో ఉంటాయని కావున ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ నవ్య కాంత సూచించారు.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ట్రాఫిక్ గైడ్ వెంకటేష్, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎన్నంటే ఉంటా..

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

కారేపల్లి, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి:

వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తన నివాసంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ



సమావేశానికి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించి చరిత్ర సృష్టించిన ప్రజానీకానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. 2018 ఎన్నికల్లో నేను ఓడించిన వ్యక్తినే 2023 మళ్లీ పార్టీ బీఫామ్ ఇచ్చారు. అయినా పార్టీకి కట్టుబడి ఉండాలనే సంకల్పంతో ఎన్నికల్లో ప్రచారం చేసాను, మీకందరికీ తెలిసిన విషయమే అయినా రెండో దఫా ఓడిపోయిన వ్యక్తి ని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా నియమించడం ఎంతవరకు సవబు అని ఆవేదన వ్యక్తం చేస్తూ అత్యవసరంగా పార్టీకి రాజీనామా చేయాల్సి వచ్చిందని అన్నారు. అందుకు కార్యకర్తలు అంతా నన్ను క్షమించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలతోనే నా ప్రయాణం సాగిస్తానని, మీ వెంటే ఉంటూ ప్రతి సమస్యను నా సమస్యగా తీసుకుంటూ ముందుకు వెళ్తానని, ఎవరు కూడా ఆ ధైర్యపడోద్దని భరోసా కల్పించారు.ఈ సమావేశంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు కార్యకర్తలు మాట్లాడుతూ మా గుర్తు, మా పార్టీ మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కే అని ముక్తకంఠంతో తెలియజేశారు. అదేవిధంగా రాములు నాయక్ అడుగుజాడల్లోనే మేమంతా ఉంటామని, మాజీ ఎమ్మెల్యే తీసుకునే నిర్ణయానికి మేమంతా కట్టుబడి ఉంటామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ తీసుకున్న ఈ నిర్ణయం ఎన్నికల ముందే తీసుకుంటారని ఎదురు చూసి నిరాశ చెందామని, ఇప్పటికైనా సరైన మంచి నిర్ణయం తీసుకున్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని,నాటి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని, రాజకీయాలకు స్వచ్ఛమైన రాజకీయాలకు శ్రీకారం పెట్టిన మంచి మనిషిని, అంతటి మంచి మనిషి అయినా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ను బిఆర్ఎస్ పార్టీ అడుగడుగున అవమాన పరిచిందని గుర్తు చేసుకుంటూ ఎంపీపీ మాలోత్ శకుంతల తో పాటు కార్యకర్తలు కన్నీళ్ళ పర్వంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనీఫ్, ఎస్.కె బీబా, మాజీ సర్పంచ్లు మాలోత్ కిషోర్, లావుడియా కిషన్,భూక్య సైదా,బానోత్ కుమార్, మాజీ దిశా కమిటీ సభ్యుడు కుమార్, మార్కెట్ డైరెక్టర్ నరేష్ నాయక్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ ఉపసర్పంచ్ భూక్య చాందిని, నాయకులు తడికమల్ల నాగేశ్వరరావు, మెరుగు రత్నరాజు, జూపల్లి రాము, షఫీ, రవీందర్,బిక్షం, దేవేందర్,చందు, రామారావు,నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఏన్కూరులో బిజెపి రోడ్ షో

ఏన్కూరు ఏప్రిల్ 22: ప్రజాజ్యోతి

బిజెపి ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఏన్కూరులో ఆ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. స్థానిక సాయిబాబా దేవాలయం దగ్గర నుంచి ప్రారంభమైన రోడ్ షో ఏనుకూరు ప్రధాన సెంటర్ మీదుగా కొనసాగింది.రానున్న కాలంలో భారతదేశం తిరుగులేని శక్తిగా ఎదగాలంటే మళ్ళీ మోదీని గెలిపించాలని,మోధీ ప్రధానమంత్రి కావాలంటే ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావును గెలిపించాలని పలువురు నాయకులు కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నా



యన్నారు.బిజెపి తోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, బిజెపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి తాండ్ర వినోద్ రావు తో పాటు,జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యాంసుందర్ నాయక్ ,అసంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరు నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేశ్ ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డా అరుణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుళ్ల వెంకటేశ్వరావు, మండల నాయకులు చింతనబోయిన రాందాస్, గుగులోత్ శశికిరన్, ఈసం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు

సదాశివపేట : వేసవి తాపాన్ని తగ్గించి వంటికి చలువ చేసే అంబలి కేంద్రాన్ని సదాశివపేట లో ఏర్పాటు చేశారు.సామాజిక వేత్త ఆత్మకూర్ కిష్టాగౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సదాశివపేట మాజీ మునిసిపల్ చైర్మన్



,సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆత్మకూర్ రామాగౌడ్ అధ్వర్యంలో సోమవారం సదాశివపేట లో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని సదాశివపేట మునిసిపల్ చైర్మన్ అపర్ణా పాటిల్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూర్ కిష్టా గౌడ్ గారు కుల మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయం గా నిలిచి పోయారని ఆయన బాటలోనే ఆయన కుమారుడు రామాగౌడ్ కూడా ప్రజా సేవలో ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సదాశివపేట మాజీ మునిసిపల్ చైర్మన్ లు శ్రీనివాస గౌడ్,సత్యన్నారాయణ కౌన్సిలర్ శ్రీశైలం మాజీ కౌన్సిలర్ ఔదంబర్ మరియు ఆత్మకూర్ అనూరాధ తదితరులు పాల్గొన్నారు.పార్టీలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమం నేటి నుండి రెండు నెలల వరకు ప్రతిరోజూ నిర్విఘ్నంగా కొనసాగనున్నదని రామాగౌడ్ తెలిపారు..

## అరుణాచల్‌ప్రదేశ్‌లో 8 కేంద్రాల్లో రీ పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

ఏప్రిల్ 24వ తేదీ ఉదయం 6 గంటల నుంచి మద్యాహ్నం 2.00 గంటల మధ్య ఈ రీపోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేసింది. తూర్పు కమెంగ్ జిల్లాలోని బమెంగ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సరియో, కురుంగ్ కుమేలో న్యాపిన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని లంగేతే లత్, దింగ్సర్, బొగియా సియుమ్, జింబారితోపాటు అప్పర్ సుబాన్సిరి జిల్లాలోని నాకో అసెంబ్లీ నియోజకవర్గంలోని లెంగి కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని స్పష్టం చేసింది.గత శుక్రవారం అరుణాచల్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికలు కూడా జరిగాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో హింస చెలరేగింది. దీంతో ఈవీఎంలు సైతం దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ఉన్నతాధికారులు నివేదిక అందించారు. అనంతరం ఎనిమిది కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలను ఈసీ జారీ చేసింది.అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 60 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందులో 10 మంది ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొలి దశలో 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఎన్నికల జరిగాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఎనిమిది కేంద్రాల్లో రీ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ఆదేశించింది.దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ముగిసింది. ఇక సెకండ్ విడత ఏప్రిల్ 26న జరగనుంది. అనంతరం మే 7, 13, 20, 25, జూన్ 1న జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం జూన్ 4న విడుదల కానున్నాయి. ఇదిలా ఉంటే 400 సీట్లకు పైగా బీజేపీ గెలుచుకుంటుందని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# అర్ధరాత్రి అక్రమ మైనింగ్..



మొదటిపేజీ తరువాయి..

బుక్ చేసుకున్న వారికి విక్రయించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఇసుక అక్రమ తవ్వకాలు జరగకూడదని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా విజిలెన్స్ విభాగాలతో తనిఖీలు చేపట్టాలని అధికారులను సూచించారు. కానీ ఇసుక క్వారీల్లో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి, పగళ్ళు జరుగుతున్న తవ్వకాలను అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. చర్ల మండలం పెద్దపల్లి ర్యాంపు పై అనేక ఫిర్యాదులు వస్తున్నప్పటికీ మైనింగ్, టిఎస్ఎండిసి అధికారులు అటువైపుగా వెళ్లకపోవడం విశేషం. లోడింగ్ కి వెళ్లే ప్రతి లారీ డ్రైవర్ నుండి ఇసుక లోడ్ చేసేందుకు అక్షరాల 3వేల రూపాయలు అదనంగా దోచుకుంటూ ఉంటే అరికట్టాల్సిన అధికారులు పట్టించు కోకపోవడం గమనార్హం.

**జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతర్**

నదుల్లో భారీ యంత్రాపరికరాలతో ఇసుక తవ్వకాలు చేపట్ట రాదని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటికీ ఈ ఆదేశాలు తమకు వర్తించవన్నట్లుగా భారీ యంత్రాలతో ఇసుకను తోడుతూ ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ప్రధాన రహదారులపై ఇసుక లారీలు వెళ్లేటప్పుడు వెనక నుండి నీళ్లు విపరీతంగా కారిపోతుండడం అందరం చూస్తూనే ఉంటాం. దీన్ని బట్టి చూస్తే యంత్రాలతో గోదావరి నదిని ఎంత లోపలి వరకు తవ్వుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే కొన్ని ఇంటెక్ వెల్ ల వద్ద గోదావరి నీరందక పరిసర గ్రామాల ప్రజలకు మంచినీటి సరఫరా జరగడం లేదు. ఇలా గోదావరిని ఇష్టానుసారంగా తవ్వేస్తూ ఉంటే భవిష్యత్తు ముందు తరాలకు భూగర్భ జలాలు అందకుండా



పోయే అవకాశాలు ఉన్నాయని కొందరు మేధావులు హెచ్చరిస్తున్నప్పటికీ ఈ దుర్మార్గపు చర్యలను ఏ అధికారులు అదుపు చేయలేకపోతున్నారు. ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చే విషయంలో ఉన్న ఉత్సాహం అధికారులకు అక్రమాలను అరికట్టడంలో ఉండడం లేదని ప్రజలు భావిస్తున్నారు.

## 24న ఇంటర్ ఫలితాల వెల్లడి

మొదటిపేజీ తరువాయి..

వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఫస్టియర్, సెకండియర్‌లో కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 10వ తేదీ వరకు మూల్యాంకణం పూర్తి కాగా, ఫలితాలు విడుదల చేసేందుకు సిద్ధమైంది. మార్కుల నమోదు పాటు సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టారు. కాగా, విద్యార్థులు రాసిన జవాబపత్రాలను మూడేసి సార్లు పరిశీలించి కోడింగ్, డీకోడింగ్ పక్రియను పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. గత సంవత్సరం మే 9న ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. సారి 15 రోజుల ముందే ఫలితాలను వెల్లడించాలని బోర్డు నిర్ణయించింది. అందుకు మూల్యాంకణం కూడా ఫలితాల ప్రకటన అనంతరం విద్యార్థుల సౌలభ్యం కోసం మార్కుల జాబితాను వివిధ మార్గాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలంగాణ ఇంటర్ బోర్డు వెల్లడించింది తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరో 10 రోజుల్లో

వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రావడంతో ఫలితాల వెల్లడికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. టెన్త్ జవాబపత్రాల మూల్యాంకన పక్రియ ఏప్రిల్ 20తో ముగిసింది. ఫలితాలను డీకోడింగ్ చేయడానికి మరో వారంరోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో 10 రోజుల్లో ఈ పక్రియ అంతా పూర్తిచేసి ఏప్రిల్ 30న ఫలితాలను వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఏప్రిల్ 30న కుదరని పక్షంలో మే 1న పదోతరగతి ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ దృష్ట్యా మంత్రులుకాకుండా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం వీటిని విడుదల చేయనున్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఏప్రిల్ 3 నుంచి పదోతరగతి జవాబపత్రాల స్పాట్ వాల్యుయేషన్ పక్రియ మొదలైంది.

## విద్వేషాలు రెచ్చగొట్టొద్దు

మొదటిపేజీ తరువాయి..

_ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఫైరయ్యాయి. కాంగ్రెస్ మళ్లీ



అధికారంలోకి వస్తే చొరబాటుదారులకు, అధికంగా పిల్లలు ఉన్నవారికి సంపదంతా దోచిపెడుతుందన్న మోదీ వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపాయి. ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే అసత్యాలు మాట్లాడుతున్నారంటూ ఫైరయ్యారు. అదేవిధంగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సైతం స్పందించి ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాని మోడీకి చేతులు జోడించి చెబుతున్నా.. సమస్యలపై మాట్లాడండి. అంతేకానీ, విద్వేషాలు రెచ్చగొట్టొద్దన్నారు. దేశాన్ని నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తుందని, చాలామంది పేదరికం నుంచి బయటపడేందుకు ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్నారని, అదేవిధంగా ప్రజలు నిత్యావసర ధరలు పెరగడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత పదేళ్లలో మీరు దేశానికి ఏం చేశారో చెప్పాలని.. ముఖ్యంగా బీహార్ కు ఏం చేశారు చెప్పాలని తేజస్వీ యాదవ్ ప్రధాని మోదీని ప్రశ్నించారు. దేశాభివృద్ధికి, బీహార్ అభివృద్ధికి మీ విజన్ ఏంటో స్పష్టంగా వివరించాలి కానీ, అనవసర వ్యాఖ్యలు చేయొద్దన్నారు. దేశంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రజల దృష్టిని మళ్లీంచేందుకు ప్రధాని అలా మాట్లాడుతున్నారని తేజస్వీ యాదవ్ అన్నారు.ప్రధాని వ్యాఖ్యలపై తేజస్వీ యాదవ్ భావోద్వేగంతో స్పందించారు. ఇటు మిగతా ప్రతిపక్ష పార్టీలు కూడా తీవ్ర స్థాయిలో ఫైరయ్యాయి. ప్రధాని మోదీ అలా మాట్లాడడం సరికాదన్నారు. మోదీ తీవ్ర అసంతృప్తితోనే అలా మాట్లాడుతున్నారని వారు అన్నారు.

## శ్రీనగర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు..

న్యూఢిల్లీ,ఏప్రిల్22: ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన కేసులో కీలక చర్యలు తీసుకుంటూ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లోని 9 ప్రాంతాల్లో సోదాలు చేస్తుంది. ఈ దాడిలో ఎన్ఐఏ అధికారులతో పాటు జమ్మూ కాశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారు. శ్రీనగర్‌లోని కలమ్‌దన్‌పోరాలోని ముజమ్మిల్ షఫీ ఖాన్ (25) ఇంట్లో తనిఖీలు చేస్తుంది. దీంతో పాటు శ్రీనగర్‌లోని నవాబజార్‌లో కూడా దర్యాప్తు సంస్థ దాడులు కొనసాగిస్తుంది. ఆ తర్వాత శ్రీనగర్‌లోని గోకడల్‌లోని ముస్తాక్ అహ్మద్ ఇంటిపై దర్యాప్తు సంస్థ దాడులు చేసింది.కాగా, ఇటీవల జనవరి నెలలో ప్రత్యేక దర్యాప్తు సంస్థ (%ూ×ూ%) ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన ఒక పోలీసుతో సహా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసింది. అరెస్టైన నిందితులిద్దరూ క్రాస్ బోర్డర్ నార్కోటిక్స్ సిండికేట్‌తో సంబంధాలను కలిగి ఉన్నారని ఆరోపించారు. జమ్మూ సెలక్షన్ గ్రేడ్ కానిస్టేబుల్ సైఫ్ ఉద్దీన్, ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా ఉరీ మాజీ సర్పంచ్ ఫరూక్ అహ్మద్ జంగల్ ఉగ్రవాదులకు నిధులు సమకూర్చిన కేసులో అరెస్టయ్యారు. అయితే, అంతకుముందు జూన్ 2023లో కూడా జమ్మూకశ్మీర్‌లోని రెండు జిల్లాల్లో టెర్రర్‌కు నిధులు సమకూర్చిన కేసులో దర్యాప్తు సంస్థ సోదాలు చేసింది. ఆ తర్వాత దక్షిణ కాశ్మీర్‌లోని పుల్వామా, షోపియాన్ జిల్లాల్లో పలు చోట్ల దాడులు నిర్వహించారు. పుల్వామా జిల్లాలోని సెదర్‌గుండ్, రత్నిపోరా అనే రెండు గ్రామాల్లో ఎన్ఐఏ దాడులు చేసింది.అయితే, శ్రీనగర్‌లో జీ-20 సమావేశానికి ముందు ఉగ్రవాద సంబంధిత కేసుల్లో జమ్మూ కాశ్మీర్‌లోని ఏడు జిల్లాలు, శ్రీనగర్, పుల్వామా, అవంతిపోరా, అనంత్‌నాగ్, షోపియాన్, పూంచ్, కుప్వారాలోని 15 చోట్ల ఎన్ఐఏ రైడ్స్ నిర్వహించింది. 70కి పైగా చోట్ల ఉగ్రవాదులు, వారి సహాయకులపై దాడులు చేసిన ఎన్ఐఏ కీలక ఆధారాలను సేకరించింది.

## ఎన్నికల ముందు మమతకు భారీ షాక్

మొదటిపేజీ తరువాయి..

జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీని కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక పక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక పక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ పిటిషన్లపై విచారణ నిమిత్తం కోల్‌కతా హైకోర్టులో ప్రత్యేక డివిజన్ బెంచ్ ఏర్పాటైంది. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన ఈ ధర్మాసనం.. 2016 నాటి టీచర్ల నియామక పక్రియలో అవకతవకలు జరిగినందున అది చెల్లదని తీర్పు వెలువరించింది. తక్షణమే ఆ నియామకాలను రద్దు చేసి కొత్త నియామక పక్రియ ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌ను సూచించింది. నాటి వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో 2016 ఉపాధ్యాయ నియామక పక్రియతో ఉద్యోగాలు పొందిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నాలుగు వారాల్లోగా తాము అందుకున్న వేతనాలను తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. ఆ డబ్బు వసూలు బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని సూచించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీ ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అయితే కోల్‌కత్తా హైకోర్టు తీసుకున్న తాజా నిర్ణయం.. మమతా ప్రభుత్వానికి పెద్ద దెబ్బ అనే అభిప్రాయం అయితే రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అయితే ఈ మొత్తం ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర భర్తీ పక్రియ మళ్లీ తాజాగా నిర్వహించాలని సూచించింది. ఇక ఈ పక్రియ అంతా పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ జరగాలని ఆ ఆదేశాల్లో ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక 2016లో ఎయిడ్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ లెవెల్ సెలక్షన్ టెస్ట్ నిర్వహించింది. మొత్తం 24,640 ఉపాధ్యాయుల పోస్టులకు ఈ పరీక్ష నిర్వహించారు. దీంతో దాదాపు 23 లక్షల మంది ఈ పరీక్షకు హాజరయ్యారు.



## పాక్ ఆక్రమిత కశ్మీర్ మాదే.. ఎవరు ఆందోళన పడొద్దు

### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

డార్జిలింగ్,ఏప్రిల్ 22: పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రజలు భారత్‌తో కలిసి జీవించాలని డిమాండ్ చేస్తారని అన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందవద్దు.. పీఓకే మాదే, అలాగే ఉంటుందన్నారు. భారతదేశం యొక్క బలం పెరుగుతోంది.. భారతదేశ ప్రతిష్ట ప్రపంచ వ్యాప్తంగా డెవలప్మెంట్ అవుతుందన్నారు. మన ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది.. ఇప్పుడు పీఓకేలోని మన సోదరులు, సోదరీమణులు స్వయంగా మనతో కలిసి రావాలని డిమాండ్ చేస్తున్నారని రాజ్ నాత్ సింగ్ వెల్లడించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన బహిరంగ సభలో కేంద్రమంత్రి రాజ్ సింగ్ సింగ్ ప్రసంగిస్తూ.. పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు చాలా వరకు క్షీణించాయన్నారు. మీరు ఏదైనా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే, మొదట అక్కడ శాంతిభద్రతలు, పరిస్థితిని అదుపులోకి తీసుకు రావాలన్నారు. అలాగే, సందేశ్‌ఖాలీలో జరిగిన సంఘటనలను చూస్తుంటే.. బెంగాల్ లో మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం భద్రత కల్పించడం లేదు అనే విషయం అర్థం అవుతుందన్నారు. ఇక, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ సియాచిన్‌కు బయల్దేరి అక్కడి ప్రాంతంలో మోహరించిన సాయుధ బలగాలతో మాట్లాడనున్నారు. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో మొత్తం ఏడు దశల్లో ఓటింగ్ జరుగుతుంది. డార్జిలింగ్‌లో ఏప్రిల్ 26వ తేదీన రెండో దశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.


















Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967